Licenced to Post without Prepayment (PMG/VJ/PWPP/17/2009-11)

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు · స్థాపితం: 1930 · జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

*Longest Living Newspaper in Telugu Journalism*

షైన్
సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల
ప్రత్యేకతలు
- పూర్తిగా/పాక్షికంగా కదులుతున్న పళ్ళతో బాధపడుతున్న వారికి అత్యాధునిక పద్ధతిలో ఫిక్స్‌డ్ పళ్ళు అమర్చుట.
- ఇంప్లాంటేషన్.
- ఎత్తుపళ్ళు, వంకరపళ్ళు సరిచేసే చికిత్స.
- రూట్ కెనాల్ ట్రీట్‌మెంట్.

డా॥ SK. మహమ్మద్ అలి
కాస్మొటిక్ డెంటల్ సర్జన్
ఫోన్: 0861-2340032

# జమీన్‌రైతు

సంపుటి: 80 • సంచిక: 36 • 21-8-2009 శుక్రవారం • పేజీలు: 16 • విడి ప్రతి: రూ.5/-

కేర్
సూపర్ స్పెషాలిటీ దంతవైద్యశాల
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు మరియు రిటైర్డ్ ఉద్యోగుల ట్రీట్‌మెంట్‌కు అయ్యే ఖర్చును తిరిగి పొందే (రీయింబర్స్‌మెంట్) సదుపాయం కలదు.
డా॥ అలూరు స్వరూప్‌కుమార్‌రెడ్డి, MDS,
Asst. Professor Endodontics
పొగతోట, నెల్లూరు - ఫోన్ : 2303300



# చిరుకు కేంద్రంలో మంత్రిత్వం!

- కాంగ్రెస్‌తో కలయికకు ముఖ్యమంత్రి ప్రలోభం

ప్రజారాజ్యం పార్టీ పరిస్థితి దీనంగా మారింది. పార్టీ ఏర్పాటు జరిగిన సంవత్సరం లోపలే దాని వునికి అనుమానంగా మారుతున్నది. నేను గనుక ఈల వేశానంటే అని మాయలోడు సినిమాలో గారడీ వాడిగా రాజేంద్ర ప్రసాద్ అన్నట్లు, నేను జనంలోకి వెళ్తే చరిత్ర మారి పోతుందని చిరంజీవి ఎంత మేకపోతు గాంభీర్యంతో ప్రకటనలు చేస్తున్నా ఆ పార్టీలో పరిస్థితి మాత్రం ఏమీ బాగాలేదు. గంటా శ్రీనివాసరావు, కన్నబాబు, వంగా గీత వంటి ఐదారుగురు ఎమ్మెల్యేలు మాత్రమే ప్రజారాజ్యాన్ని ఇట్లానే కొనసాగించి, వచ్చే ఎన్నికలకు పార్టీ బాగా బలపడుతుందని; ఏదో ఒక పార్టీలో చేరి మన అస్థిత్వాన్ని వదలుకొనే కంటే జనంలో చిరంజీవికి వున్న అభిమానాన్ని రాజకీయ శక్తిగా మలచుకోవాలని కోరుతున్నారు. తతిమా ఎమ్మెల్యేలు ఎవరిలో ఈ ఆశ లేదు. కేవలం 18 మంది ఎమ్మెల్యేలను పెట్టుకొని మనం చేయగల్గింది ఏదీ లేదు. మున్సిపాలిక భాగం మునిసిపల్ ఎన్నికలలో ప్రజారాజ్యం తరపున నిలబెట్టడానికి అభ్యర్థులు దొరికే పరిస్థితి కూడా లేదు. రోజు రోజుకూ చివికి శిథిలమై పోవడం తప్ప పునరుజ్జీవ అవకాశం లేదు. అటువంటప్పుడు, కళ్ల ముందు పడవ మునిగిపోవడం చూస్తూ వుండిపోవడం కంటే, కాంగ్రెస్‌లో విలీనమై పోవడం మేలు. దానివల్ల ఎమ్మెల్యేలకు అధికారపార్టీ హోదా వస్తుంది. పనులు బాగా జరుగుతాయి. అందరం బాగు పడతాము అని వాదిస్తున్నారు మెజార్టీ ఎమ్మెల్యేలు. దాదాపు 12 మంది పిఆర్‌పి ఎమ్మెల్యేలు ఇప్పటికే ముఖ్యమంత్రితో వ్యక్తిగత స్థాయిలో ఒప్పందాలు కుదుర్చుకొన్నారని సిఎం పేషీ వార్తలు నిర్ధారిస్తున్నాయి. సరైన సమయం కోసం చూడడం తప్ప, కాంగ్రెస్‌లో చేరి పోవడానికి వీరందరూ ఒక నిర్ణయానికి వచ్చేశారని చెప్తున్నారు.

ఇదిట్లా వుంటే, అసలు చిరంజీవినే కాంగ్రెస్‌లోకి ఆకర్షించాలన్నది ముఖ్యమంత్రి తాజా వ్యూహంగా చెప్తున్నారు. చిరంజీవి అందుకు సమ్మ

కొరవ 14వ పేజీలో

# ప్రభువు పాలనలో కరవా?

రాష్ట్రంలో కరవు వుందని అంగీకరించడానికి ముఖ్యమంత్రి సుతరామూ ఇష్టపడడం లేదు. కరవు తాకిడి తగిలిన జిల్లాలు, మండలాల ప్రకటన చేయడానికి సుముఖత చూపడం లేదు. శాసనసభలో ప్రతిపక్షాలు ఎంత ఒత్తిడి తెచ్చినా దాటవేత వైఖరి అవలంభిస్తున్నారు. ఇందుకు ప్రభుత్వం చెప్తున్న కారణం – ఒకసారి కరవు ప్రకటన చేస్తే రైతులకు బ్యాంకులు రుణాలివ్వవు కాబట్టి సాధ్యమైనంత ఆలస్యంగా ప్రకటన చేయడం మంచిదని. అయితే ఇది కుంటిసాకు మాత్రమే. కరవు ప్రకటన విడుదల చేస్తే, రైతులకు ఎన్నో రకాల ప్రయోజనాలు కల్గుతాయి. అన్ని రకాల అప్పుల వసూలు నిలిచిపోతుంది. కేంద్ర ప్రభుత్వం విపత్తు నివారణ నిధి నుంచి పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తుంది. ఎరువులు, విత్తనాలు వంటివి సబ్సిడి మీద పంపకం చేస్తారు. మంచినీళ్ల సరఫరాకు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు జరుగుతాయి. నిరుపేదలకు బియ్యం, నిత్యావసర వస్తువులు వుచితంగా సరఫరా అవుతాయి. రాష్ట్ర ప్రభుత్వం మీద నిధుల ఒత్తిడి తగ్గుతుంది. కరవు నివారణ చర్యలను ముమ్మరంగా చేపట్టవచ్చు. ఇన్ని ప్రయోజనాలు లభిస్తాయని తెలిసి కూడా ప్రభుత్వం కరవు ప్రకటన జారీ చేయకుండా నాన్చుడు వైఖరి అవలంభించడానికి ప్రధాన కారణం – తన పాలనలో రాష్ట్రంలో కరవు ఏర్పడిందన్న వూహను వైఎస్ భరించలేక పోవడమని చెప్తున్నారు. తనది ప్రభువు పాలన అని ఆయన నమ్మకం. తనకు దేముడి నుంచి పూర్తి సహాయ సహకారాలు అందాయని ఆయన విశ్వాసం. అందువల్లనే బెత్లేహేం తీర్థయాత్ర నుంచి తిరిగి రాగానే, తాను ఇజ్రాయిల్‌లో అడుగుపెట్టగానే ప్రభువు

కొరవ 14వ పేజీలో

## కార్టూన్ స్కేప్



నాయనా గణేషా... ఎందుకైనా మంచిది ఈ గుడ్డ కట్టకెళ్లు.

ప్రథమవర్ధంతి



స్వర్గీయ శ్రీమతి పార్లపల్లి అన్నపూర్ణమ్మ

తన మమతానురాగాలతో మా అందరి మనసుల్లో సుస్థిర స్థానం ఏర్పరచుకొని దివికేగిన శ్రీమతి పార్లపల్లి అన్నపూర్ణమ్మ లేని లోటు తీర్చలేనిది.

తే 31-08-2009 ది ప్రథమవర్ధంతి సందర్భంగా

ఆమె ఆత్మకు శాంతిని కలుగజేయమని మనసారా భగవంతుని ప్రార్థిస్తున్నాము.

భర్త : పార్లపల్లి రాజగోపాలయ్య, B.E
(రిటైర్డ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్)
మరియు కుటుంబ సభ్యులు

# నెల్లూరు ముచ్చట్లు

[illegible]

## నెల్లూరులో జనార్దనరెడ్డి!

మాజీ ముఖ్యమంత్రి, రాజ్యసభ సభ్యుడు నేదురుమల్లి జనార్దనరెడ్డి 18 తేది నెల్లూరు వచ్చారు. స్వర్ణముఖి గెస్ట్ హౌస్‌లో బస చేసిన ఆయన్ను పలువురు పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పత్రికల వారితో ఆయన పిచ్చాపాటీగా మాట్లాడుతూ రాష్ట్రంలో, జిల్లాలోని కాంగ్రెస్ నాయకుల మధ్య స్వల్ప విబేధాలున్నాయి. 2009 ఎన్నికల సందర్భంగా ఇవి తలెత్తినట్లు చెప్పారు. ఇందిరాగాంధీ హయాం నుంచి తాను కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా వుంటూ ఎన్నోపదవులు అలంకరించానని, పార్టీకి వ్యతిరేకంగా ఈ జన్మలో పని చేసే అవకాశం లేదన్నారు. నేదురుమల్లి రాజలక్ష్మమ్మ మాట్లాడుతూ వెంకటగిరిలో తామే గెలవలేకపోయామని, ఇతరులను ఓడించే శక్తి తమ కెక్కడిదన్నారు. అక్కడ (గూడూరులో) ఓడిపోయినవాళ్లు ఓటమికి కారణాలు విశ్లేషించుకోమని సలహాయిచ్చారు. తమ కుమారుడు రాంకుమార్ గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో తిరుగుతూ పార్టీ మంచి చెడ్డలు చూస్తాడని స్పష్టం చేశారు.

## నెల్లూరులో ఆగిన పురందేశ్వరి

కేంద్ర మానవ వనరుల సహాయ మంత్రి దగ్గుబాటి పురందేశ్వరి, ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వరరావు 17తేది తిరుమల వెళ్తూ ఐదవ నెంబర్ జాతీయ రహదారిపై గల మందాకిని ప్లాజా దగ్గర భోజనానికి ఆగారు. ఈ ప్లాజా నిర్వాహకుడు శ్రీనివాసులు నాయుడు గతంలో తెలుగుదేశంలో వున్నప్పుడు వెంకటేశ్వరరావుతో మంచి సంబంధ బాంధవ్యాలు నడిపేవారు. భోజనం చేసాక అనారోగ్యానికి గురై కోలుకొంటున్న తెలుగు నేత వైటి నాయుడిని వెంకటేశ్వరరావు ఫోన్‌లో పరామర్శించారు.

18తేది మంత్రి పురందేశ్వరిని విక్రమసింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ విశ్వేశ్వరరావు తిరుమలలో మర్యాదపూర్వకంగా కలిశారు. యూనివర్సిటీ అభివృద్ధికి నిధులడిగారు. మహిళా హాస్టల్ నిర్మాణానికి నిధులిస్తామని పురందేశ్వరి ఆయనకు హామి ఇచ్చారు.

బంగారం స్పెషల్ ఆఫర్
BIS 916 హాల్‌మార్క్
బంగారు ఆభరణములపై
సవరకు రూ.400/- తగ్గింపు.
గ్రాముకు రూ.50/- తగ్గింపు.
డైమండ్స్ పై 10% తగ్గింపు.
గోల్డ్ ప్యాలెస్
హోటల్ శివం ఎదురుగా,
జిల్లా పరిషత్ ఆఫీసు సెంటర్,
ఆచారివీధి, నెల్లూరు.
ఫోన్: 2331133, 2327611

## పాపం డిఎస్పీ!

నెల్లూరు నగర డిఎస్పీ రాధిక ఉత్సాహంగా డ్యూటీ నిర్వహిస్తుండడం వల్ల మీడియాలో ఆమెకు కవరేజీ హెచ్చింది. ఇది పోలీసు దొరల కన్ను కుట్టింది. 16 తేది జడ్పీమీటింగ్ హాల్‌లో జరిగిన జర్నలిస్టుల సమావేశానికి మంత్రి రామనారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశానికి వచ్చిన జర్నలిస్టులను అమూలాగ్రం శోధించమని ఉన్నతాధికారులు డిఎస్పీని ఆదేశించడంతో ఆమె ఆ పని చేసి విలేకరుల చేత తిట్లుతిన్నారు. ఉన్నతాధికారులు తెలివిగా డిఎస్పీని ఈ 'శోధన' వుచ్చులో ఇరికించారు. పాపం... రాధిక!

## ఎస్టిమేట్స్ కమిటీలో మాగుంట

లోక్‌సభ ఎస్టిమేట్స్ కమిటీలో సభ్యునిగా ఒంగోలు ఎమ్పీ మాగుంట శ్రీనివాసులురెడ్డి నియమితులయ్యారు. 2010 వరకు ఆయన ఈ పదవిలో వుంటారు.

## ఎస్సీ, ఎస్టీ కమీషన్ పర్యటన

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమీషన్ సభ్యులు కిషన్‌సింగ్ నాయక్, ప్రతాప్ కుమార్‌లు 19తేది నెల్లూరు వచ్చారు. ఆర్అండ్‌బి అతిథి గృహంలో జిల్లాలోని వివిధ శాఖలు ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలపై వున్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి వివరాలు రాబట్టారు. ఆతర్వాత కిషన్‌సింగ్ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీలపై జరిగిన దాడులకు సంబంధించి 8వేల కేసులు నమోదై వున్నాయన్నారు. కమిషన్ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు.

## సుధాకర్‌కు ఇండియన్ పోలీసు మెడల్

నెల్లూరు సిసిఎస్ హెడ్ కానిస్టేబుల్ ఎస్. సుధాకర్‌కు కేంద్ర ప్రభుత్వం ఆగష్టు15న ఇండియన్ పోలీస్ మెడల్ ప్రకటించింది. పోలీస్‌శాఖలో నిఖార్సుగా పనిచేసే పోలీసుల్లో సుధాకర్ ఒకడు. అందువల్లే ఆయనకు 202 రివార్డులు, 14 ప్రశంసపత్రాలు గతంలో వచ్చాయి. సుధాకర్‌ను ఎస్పీ మల్లారెడ్డి, జిల్లా పోలీసు అధికారుల సంఘం అభినందించాయి.

## ప్రక్కకు తిరిగిన అమ్మవారి కాళ్లు!

నెల్లూరు నగర శివార్లలోని నవ బాలదుర్గాదేవి ఆలయంలో 19తేది అద్భుతం చోటు చేసుకొంది. ఇక్కడ ప్రతిష్ఠించిన అమ్మవారి విగ్రహంలోని పాదాలు ఒకదానికొకటి తగిలివుంటాయి. కాని ఇవి దూరంగా జరిగివుండడం చూసిన పూజారి, ఆలయధర్మకర్త సుబ్రహ్మణ్యంకు తెలిపారు. ఈ విషయం దావానలంలా ప్రాకడంతో మహిళలు పెద్ద సంఖ్యలో అమ్మవారి దర్శనానికి బారులు తీరారు.

## బిజెపి నుంచి ఓజిలి తొలగింపు

బిజెపి అనుబంధవిభాగం బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షునిగా పని చేస్తున్న ఓజిలి సుధాకర్‌ను పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి తొలగించమని రాష్ట్ర కమిటీకి బిజెపి జిల్లా అధ్యక్షుడు పి. సురేంద్రరెడ్డి సిఫార్సు చేశారు. దివంగత పార్టీనేత రామకృష్ణారెడ్డి హత్యోదంతంపై కోర్టులో జరుగుతున్న వాదనల్లో సుధాకర్ సిపిఎంపార్టీకి అనుకూలంగా సాక్ష్యం చెప్పడంతో పార్టీ ఈ నిర్ణయం తీసుకొన్నట్లుంది.

## ఆ ప్రాజెక్టులు పూర్తి కావు!

సిపిఐ రాష్ట్ర నాయకుడు చాడా వెంకటరెడ్డి 16తేది నెల్లూరు వచ్చారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఇరిగేషన్ ప్రాజెక్టులను నిర్మిస్తున్నానంటూ రాష్ట్ర ప్రజలను తప్పుత్రోవ పట్టిస్తున్నాడు. నిజానికి ఈ ప్రాజెక్టులు మరో పదేళ్ల గడచినా పూర్తి కావు. జలయజ్ఞం పేరుతో నిర్మిస్తున్న ప్రాజెక్టులకు ఎంతమేర నిధులు విడుదల చేశారు, ఏ మేరకు పనులు పూర్తయ్యాయి; ఎప్పటికి ఇవి పూర్తవుతాయన్న విషయమై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## నెల్లూరుకు నానోకార్లు

మధ్యతరగతి ప్రజలు స్వంత కారులో తిరగాలనే స్వప్నం నిజం చేసిన 'నానో' కార్లు నెల్లూరు నగరానికి వచ్చేశాయి. ఎంబి బ్రదర్స్ షోరూంలో 17తేది జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ రాంగోపాల్, ఎస్పీ మల్లారెడ్డి నానో కార్ల తాళాలను వినియోగదారులకు తమ చేతుల మీదుగా అందించారు. నెల్లూరు ఏజన్సీకి మూడు మోడల్స్‌లో 40 కార్లు వచ్చాయని ఎంబి బ్రదర్స్ అధినేత ఎం.ఆర్. గంగాధర్ ఈ సందర్భంగా చెప్పారు.



కలిచేడు మైకా కార్మిక సంక్షేమ సంస్థ ఉన్నత పాఠశాలలో 30ఏళ్ల క్రితం చదివిన విద్యార్థులు నెల్లూరులో ఒక సమావేశం ఏర్పాటు చేసుకొని తమ గురువులను సత్కరించారు.

## ప్రసన్నునికి బంగారు నామాలు

కొండ బిట్రగుంటలోని ప్రసన్న వెంకటేశ్వరస్వామికి దగదర్తి మండలం సున్నపుబట్టికి చెందిన భక్తుడు నగళ్ల రవి బంగారు నామాలు చేయించి ఇచ్చారు. బంగారు నామాలతో ప్రసన్నుని శోభ మరింత పెరిగింది.

## మస్తానయ్యకు వెంకయ్య ప్రహరీ

కసుమూరులో మస్తానయ్య దర్గా ప్రహరీగోడను కొత్తగా కడుతున్నారు. దీని ఖర్చును బిజెపి జాతీయ నేత వెంకయ్యనాయుడు కుమారుడు హర్షవర్ధన్ భరించడం విశేషంగా చెప్పకోవచ్చు.

## ఇసుక ప్రస్తావనతో ఇబ్బందిపడ్డ మంత్రి!

ఆగష్టు 15తేదీ పోలీస్‌పేరేడ్ గ్రౌండ్‌లో ఎంపిక చేసిన లబ్దిదారులకు పురపాలక మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ట్రాక్టర్లు తన చేతులమీదుగా పంపిణీ చేయను వచ్చారు. నాయుడుపేటకు చెందిన లబ్దిదారుడిని ట్రాక్టర్‌తో ఏం చేస్తావని మంత్రి అడిగారు. అతను స్వర్ణముఖిలో ఇసుక తోలుకొంటాననే సరికి మంత్రి ఖంగుతిన్నారు. వెనువెంటనే తేరుకొని ఆ పని కాకుండా మరో పని చేసుకోమని సలహాయిచ్చి సర్రున ముందుకెళ్లారు. అధికారులు ఊహించని ఈ పరిణామానికి విస్తుపోయి ఆ తర్వాత తేరుకొన్నారు.

## కలెక్టర్ కంట కన్నీళ్లు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగిన నెల్లూరు పోలీస్‌పేరేడ్ గ్రౌండ్‌లో సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా స్కూల్ పిల్లలు ప్రదర్శించిన 'దృష్టి' నృత్య రూపకం కలెక్టర్ రాంగోపాల్‌కు కన్నీళ్లు తెప్పించింది. విద్యార్థులు కంటి చూపు కోల్పోతే పడే ఇబ్బందులు హృద్యంగా ప్రదర్శించడంతో 'దృష్టి' కార్యక్రమాన్ని ఇష్టపడే కలెక్టర్ హృదయాన్ని ఈ నృత్య రూపకం కదలించి వేసింది.

## ఇందిరాభవన్‌లో ఎల్లసిరి, చాట్లకు గదులు

నెల్లూరు ఇందిరాభవన్‌లో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఎల్లసిరి గోపాల రెడ్డి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల నరసింహారావుకు మంత్రి రామనారాయణరెడ్డి కొత్త గదులు కట్టించారు. వీటిని తన చేతుల మీదుగా 15తేది ప్రారంభించిన రామనారాయణరెడ్డి పార్టీ అధ్యక్షులు కార్యాలయంలో అందుబాటులో వుండి కార్యకర్తల సమస్యలు తెలుసుకొని పరిష్కరించమని సలహాయిచ్చారు. మంత్రి పుణ్యాన ఇందిరాభవన్‌లో ఎసి గదులు సమకూరడంతో పార్టీ అధ్యక్షుల ఆనందానికి అవధులు లేవు. ప్రక్కనే సిటీ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ రాజీవ్ భవన్‌లో కార్యకర్తలకు అందుబాటులో వుండడంతో ఎల్లసిరి, చాట్ల కూడా ఏదో ఒక సమయంలోనైనా పార్టీ కార్యాలయాన్ని సందర్శించక తప్పదేమో?

## వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు

గొలగమూడి వెంకయ్యస్వామి ఆరాధనోత్సవాలు 20తేది నుంచి 24 తేదీ వరకు జరుగుతాయి. 23 తేది గరుడవాహనం, 24 తేది ఉదయం రథోత్సవం, రాత్రి తెప్పోత్సవం జరుగుతాయి.

## కానిస్టేబుల్ గొలుసు కొట్టేశారు

నెల్లూరు రాజరాజేశ్వరి దేవస్థానంలో బందోబస్తు విధుల్లో వున్న ఐదవ పట్టణ కానిస్టేబుల్ భార్గవి మెడలోని రెండు సవర్ల బంగారు గొలుసు కొట్టేసి గొలుసు దొంగలు పోలీసులకు తమ ప్రతిభ చూపారు. నగరంలో ఈ గొలుసు దొంగతనాలు ఆగకుండా జరుగుతునే వున్నా పట్టించుకొనే పోలీసు అధికారులు లేకుండా పోయారు.

అమ్మ ఫర్నిచర్స్
"A House of Life style furnitures"
గృహాలంకరణకు కావలసిన అత్యాధునిక ఇంపోర్టెడ్ ఫర్నిచర్,



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న మంత్రి రామనారాయణరెడ్డి.

# వర్షంలో ఆగష్టు 15 వేడుకలు

63వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నెల్లూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో వర్షం పడుతున్నా ఘనంగా జరిగాయి. సహజంగా తొమ్మిది గంటలకు గ్రౌండ్‌లో పతాకావిష్కరణ చేస్తారు. పురపాలక మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఐదు నిమిషాలు ఆలస్యంగా వచ్చారు. అప్పుడే వర్షం ఆరంభమయ్యింది. తడుస్తూనే ఆయన పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. నెల్లూరు డిఎస్పీ రాధికారెడ్డి పోలీసుల మార్చ్‌ఫాస్ట్ బృందానికి నాయకత్వం వహించడం విశేషంగా చెప్పుకోవచ్చు. మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగానే జడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి వెళ్లిపోయారు. ఆయన్ను ఎమ్మెల్యేలు బీద మస్తాన్‌రావు, పరసారత్నం అనుసరించారు. ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఒక్కరే విఐపి గ్యాలరీలో కనిపించారు. ఆ తర్వాత నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డితోపాటు పలువురు కాంగ్రెస్ నాయకులు బిలబిలమంటూ వచ్చేశారు. జిల్లాలోని అభివృద్ధి కార్యక్రమాల మీద జిల్లా అధికారులు తయారుచేసిన నివేదిక చదవను మంత్రికి 55 నిమిషాలు పట్టింది. జిల్లాలో వ్యవసాయ రుణమాఫీ క్రింద 2,51,471 మంది రైతులకు 496.64 కోట్ల రూపాయలు మాఫీ చేశారు. జిల్లాలో ఎరువులు, విత్తనాలకు కొరత లేదు. 25వేల మెట్రిక్ టన్నుల ఎరువులు, 61,269 క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో వున్నాయన్నారు. ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం ఫేజ్ - 1 క్రింద 90,918 గృహాలు మంజూరు కాగా, 59,036 పూర్తయ్యాయి. బలహీనవర్గాలకు గృహ నిర్మాణంలో జిల్లా రాష్ట్రంలో 8వ స్థానంలో నేదుందన్నారు. 2010 మార్చి నాటికి నెల్లూరు సమ్మర్ స్టోరేజి ట్యాంక్ నిర్మాణం పూర్తవుతుందని, 790 లక్షలతో నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామన్నారు. నగరంలో రోడ్ల నిర్మాణానికి 488 లక్షలు మంజూరు చేశామన్నారు. కార్పొరేషన్ ఆఫీసు నిర్మాణానికి రెండు కోట్లు ఖర్చు పెడుతున్నామన్నారు. పేదల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రంలో తొలిసారి చేపడుతున్న గ్రామదర్శిని కార్యక్రమం విజయవంతం చేయను అధికారులు కృషి చేస్తున్నారన్నారు. ప్రోటోకాల్ ప్రకారం మంత్రి ప్రక్కనే వుండాల్సి రావడంతో జిల్లా కలెక్టర్ రాంగోపాల్, ఎస్పీ మల్లారెడ్డి వర్షం దెబ్బకు తడచిపోయారు. మధ్యమధ్యలో వర్షం కురుస్తున్నా పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు, అధికారులకు ప్రశంసా పత్రాల కార్యక్రమం ముగియను మధ్యాహ్నం ఒంటి గంట దాటింది.

# మీరనుకుంటే ఏదైనా చేయగలరు!

విలేకరులను గతంలో మాజీ మంత్రి దివాకర్‌రెడ్డి నారదునితో పోల్చిన విషయం అందరికీ గుర్తుండే వుంటుంది. పురపాలక శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విలేకరులపై సునిశిత విమర్శలు చేశారు. 16వ తేది నెల్లూరు జడ్పీ మీటింగ్‌హాల్‌లో జర్నలిస్టులు తనకు చేసిన సన్మాన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ విలేకరులందరూ కలిసికట్టుగా వుండాలని హితవు చెప్పారు. రాజకీయ నాయకులైన మమ్మల్ని అవసరమయితే మీ రాతలతో కలపడం చేస్తారు, బాగుంటే వారిని విడగొట్టగల సమర్థులు మీరు, అలాంటిది మీలో మీరే కలహించుకొంటే ఎలా అనడంతో సభలో నవ్వులు విరిశాయి. విలేకరులకు ఏదైనా మేలు జరిగిందంటే అది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వంలోనేనన్న సంగతిని గుర్తుంచుకోవాలని సూచించారు. సమాజాభివృద్ధికి పాటుపడే జర్నలిస్టులకు ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

జర్నలిస్టుల సమావేశంలో రామనారాయణరెడ్డి.

# ఇది పురపాలక మంత్రి నగరమా?



సిపిఐ నేత చాడకు సందేహం.

ఇది నగరమా... మురికి కూపమా... ఎక్కడ చూసినా దెబ్బతిన్న రోడ్లు, మురికి గుంటలు, శివారు ప్రాంతాలైతే చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి అంటూ నెల్లూరు నగర సౌందర్యాన్ని చూసి సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చాడా వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. 16వ తేది నగరానికి వచ్చిన ఆయన సింహపురి సోయగం చూసి దిగ్భ్రాంతి చెందారు. ఇదేంటి నెల్లూరు ఇట్లుంది. మంత్రి రామనారాయణ నివసించే ప్రాంతం, నగరమే ఇట్టుంటే ఇక మిగతా ప్రాంతాలు ఎంత ఘోరంగా వుంటాయో చెప్పనవసరం లేదు. ఏం చేస్తున్నాడు మంత్రి. పురపాలక శాఖను నిర్వహిస్తూ నగరాన్ని, ప్రజల బాగోగులు పట్టించుకోకుండా ఇంట్లో కూర్చుంటే ఏమి తెలుస్తుంది. నగర వీధుల్లో తిరిగితే ప్రజలు పడే బాధలు తెలుస్తాయి అని చురకలు అంటించారు. ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఆపరేషన్ ఆకర్ష్ పేరుతో ఇతర పార్టీల వారిని కాంగ్రెస్‌లోకి లాక్కోవడం తప్ప మరేం చేయడం లేదు. దీనివలన ఎవరికీ ఉపయోగం వుండదు. తెలంగాణా ప్రజల బాగోగులు పట్టించుకొని ముఖ్యమంత్రి కోస్తా ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేస్తున్నాడన్న సంగతి నెల్లూరును చూస్తే తేట తెల్లం అవుతుందని విమర్శించారు. ఇప్పటికైనా నగర వాసుల కష్టాలు, కడగండ్లను మంత్రి, ఇతర ప్రజాప్రతినిధులు పట్టించుకోవాలని హితవు చెప్పారు.

## ● కిట కిటలాడిన బస్సులు



శ్రావణమాసంలో చివరి కళ్యాణ ముహూర్తాలు కావడంతో శని, ఆదివారాల్లో ఆర్టీసి బస్టాండ్లు, బస్సులు ప్రయాణీకులతో కిటకిటలాడాయి. ప్రధాన ఆర్టీసి బస్టాండుతోపాటు ఆత్మకూరు బస్టాండు, ఇతర కేంద్రాల్లోని బస్టాండులు సైతం కిటకిటలాడాయి. వివిధ ప్రాంతాల నుంచి వివాహ వేడుకలకు హాజరయ్యేందుకు బంధు మిత్రులు తరలి రావడంతో అన్నీ బస్సులు నిండిపోయాయి. గ్రామాల్లో తిరిగే పల్లెవెలుగు బస్సుల సంగతి చెప్పనవసరం లేదు. దీనితోపాటు లగ్జరీ, హైటెక్ సర్వీసులు వచ్చేపోయే వారితో నిండిపోయాయి. సీట్లు దొరక్క నిలబడే ప్రయాణించాల్సి వచ్చింది. ప్రయాణీకుల రద్దీని గుర్తించి అయినా అదనపు సర్వీసులు ఆర్టీసి నడపకపోవడంతో పలు అవస్థలు పడాల్సి వచ్చింది. కలెక్షన్లు, ఆదాయం భారీగా వచ్చే సందర్భాలలోనైనా ఆర్టీసి యాజమాన్యం ప్రయాణీకుల బాగోగులు పట్టించుకోకపోవడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ప్రైవేటు రక్షణ



నెల్లూరులో ప్రైవేటు సెక్యూరిటీ గార్డులకు క్రమేపి డిమాండ్ పెరుగుతోంది. ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యే నిరుద్యోగ యువకులు ఈ ఉద్యోగాల పట్ల ఆకర్షితులవుతున్నారు. మాజీ సైనికులు, విశ్రాంత పోలీసులు సైతం ఈ ఉద్యోగాల పట్ల ఆసక్తి చూపుతున్నారు. నగరంలోని వివిధ ప్రైవేటు సంస్థలు, అపార్ట్‌మెంట్‌లు, బ్యాంకులు, ఎటిఎంల దగ్గర వెయ్యి మంది సెక్యూరిటీ గార్డులుగా పనిచేస్తున్నారు. నెల్లూరు నగరంలో నాలుగు సెక్యూరిటీ ఏజెన్సీలు టెన్త్, ఇంటర్ తప్పిన విద్యార్థులకు ఉద్యోగాలిప్పిస్తామని చెప్పి కొంత మేర డిపాజిట్ కట్టించుకొని వీరికి నెలసరి రెండువేలు జీతమిస్తున్నాయి. వీరిని పనికి కుదిర్చిన చోట నాలుగు వేల రూపాయలు తీసుకొంటున్నాయి. మొత్తం ఏజన్సీలు నిరుద్యోగుల కష్టార్జితాన్ని ఈవిధంగా దోచుకొంటున్నా అడిగేవాళ్లే లేకుండా పోయారు.

# ఉత్పత్తి సంస్థల దగా

నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నా తయారీ సంస్థలు మాత్రం కొత్త ఎత్తుగడలతో, సరికొత్త మాయాజాలంతో ప్రజలను మోసం చేస్తున్నాయి. ధరలు పెంచితే డిమాండ్ తగ్గుతుందనే ఉద్దేశంతో వస్తువుల ధరలను పెద్దగా పెంచకుండా కొలతల్లో వినియోగదారులకు తెలియకుండా కోత విధించి దర్జాగా మోసం చేస్తున్నాయి. నానాటికీ పెరుగుతున్న నిత్యావసర వస్తువుల వాడకంతో సతమతమవుతున్న వినియోగదారులకు తెలియకుండానే ఉత్పాదక సంస్థలు మ్యాజిక్ తూకంతో దగా చేస్తున్నాయి. సాధారణంగా కొనుగోలుచేసే వస్తువులు 50 గ్రాములు, 100 గ్రాములు, 150 గ్రాములు, 250 గ్రాములు, 500 గ్రాములు, ఒక కిలో వంతున తూకాలలో వుంటాయి. అయితే ప్రస్తుత మార్కెట్ పరిస్థితిని గమనిస్తే వినియోగదారులు ఎలా మోసపోతున్నది అర్థమవుతుంది. చిన్నపిల్లలు తినే చాక్లెట్ల నుంచి సబ్బులు, సర్ఫ్‌పౌడర్, వాషింగ్ పౌడర్, టీ పొడి తదితర వస్తువులన్నీ కంపెనీ చెప్పిన ప్రకారం ఆయా తూకాల్లో వుండడం లేదు. ప్రతి వస్తువు బరువు తగ్గించి, అదే ధరని తెలివిగా ప్రచారం చేసుకోవడం ఆయా సంస్థల మోసానికి నిదర్శనంగా చెప్పుకోవచ్చు.

# మారుమూల ప్రాంతాల అభివృద్ధి నిధులేమయ్యాయి!



బాధ్యతాయుతంగా వ్యవహరించని డిఆర్‌డిఏ కార్యాలయం.

పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అవినీతి కారణంగా జిల్లాలోని మారుమూల ప్రాంతాలు అభివృద్ధికి దూరంగా వుంటున్నాయి. మారుమూల ప్రాంతాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కోట్ల రూపాయల నిధులు కేటాయించి పథకాల అమలుకు నిధులు విడుదల చేస్తున్నా ఆశించిన ఫలితాలు కానరావడం లేదు. ఫలితంగా గ్రామాలతో పాటు ప్రజలు సైతం దుర్భర దారిద్ర్యం అనుభవిస్తున్నారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాలను అభివృద్ధి చేసేందుకు ముందస్తు ప్రణాళికలు అధికారులు తయారు చేయడం లేదు. మంత్రులు, ఎమ్మెల్యేల నుంచి వత్తిడి వస్తేనే తప్ప అధికారులు గ్రామాలవైపు వెళ్లడం లేదు.

### *10 మండలాల గుర్తింపు*

రాష్ట్రప్రభుత్వం ఇటీవల నెల్లూరు జిల్లాలోని 10 మండలాలను వెనుకబడిన మండలాలుగా గుర్తించడం జరిగింది. 10 మండలాలు వాటి పరిధిలోని 56 గ్రామ పంచాయితీలు, 57 రెవిన్యూ గ్రామాలు, 144 గ్రామాలను ఈ జాబితాలో చేర్చారు. ఉదయగిరి, సీతారామపురం, వరికుంటపాడు, మర్రిపాడు, దుత్తలూరు, రాపూరు, కలువాయి, వెంకటగిరి, డక్కిలి మండలాలు వెనుకబడిన మండలాల జాబితాలో వున్నాయి. ఈ మండలాల్లో రహదారులు నిర్మించడం, త్రాగునీటి కొరత తీర్చడం, డ్రైనేజిలు నిర్మించడం, పారిశుధ్యం మెరుగుపరచడం, విద్యుద్ధీకరించడం, పక్కా గృహాలు నిర్మించడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సి వుంటుంది.

### అభివృద్ధికి ప్రణాళిక

రోడ్లు, భవనాలు, పంచాయితీరాజ్, గృహనిర్మాణశాఖ, విద్యుత్‌శాఖ తదితర శాఖల ఆధ్వర్యంలో మారుమూల ప్రాంతాల అభివృద్ధి చేపట్టాలన్నదే ప్రభుత్వ సంకల్పం. ఇంతకు ముందు ఈ పథకాన్ని కలెక్టరేట్‌లోని అధికారులు పర్యవేక్షించేవారు. కలెక్టరేట్‌కు పనిభారం అధికం కావడంతో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలకు అప్పగించడం జరిగింది. వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించిన గ్రామాలలో వివిధ గ్రాంట్లతో కొన్ని శాఖలు పలు కార్యక్రమాలను చేపట్టాయి. ఇవే కాకుండా మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేస్తుంది. ప్రత్యేక పథకం క్రింద విడుదలైన నిధులు ప్రక్కదారి పడుతున్నాయన్న ఆరోపణలు వున్నాయి.

ఇప్పటికే జిల్లాలోని 46 మండలాల్లో ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం, రాజీవ్‌గాంధీ గ్రామీణ విద్యుద్ధీకరణ పథం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం క్రింద రోడ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపట్టి వున్నాయి. ప్రత్యేకప్యాకేజి క్రింద విడుదలైన నిధులను ప్రక్కదారి మళ్లించి సాధారణ నిధుల ద్వారా చేపట్టిన పనులను ఈ పథకం ద్వారా చేపట్టినట్లు రికార్డులు తయారు చేసే అవకాశం లేకపోలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే పథకాలకు ఎన్ని కఠిననిబంధనలు విధించినా కూడా వాటికి ఏదో ఒక విధంగా పాలకులు, అధికారులు తూట్లు పొడుస్తూనే వున్నారు.

**జిల్లాలో బాగా వెనుకబడిన 10 మండలాల అభివృద్ధి కోసం ప్రభుత్వం మంజూరు చేసిన ప్రత్యేక నిధులు దారిమళ్లిపోయాయి.**

2004 సంవత్సరంలో కేంద్రం, రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ గృహనిర్మాణ పథకం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాలను ప్రవేశపెట్టింది. ఈ పథకాలను అమలు, పర్యవేక్షించే సంబంధిత శాఖలకు చెందిన అధికారులు అవినీతికి పాల్పడడంతో కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం జరిగిన విషయం అందరికి తెలిసిందే. ముఖ్యంగా జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో కూలీలకు చెల్లించాల్సిన నగదు స్వాహా జరుగుతున్న సంగతి ప్రతిరోజు ఏదో ఒక మండలంలో చోటు చేసుకుంటుంది. ఇదే కోవలోనే మారుమూల ప్రాంతాల అభివృద్ధి పథకాన్ని కూడా తీసుకెళ్తున్నారు అధికారులు.

### తప్పించుకొంటున్న అధికారగణం

మారుమూల ప్రాంతాల అభివృద్ధి కోసం కేటాయిస్తున్న నిధులపై తమకెటువంటి అధికారం లేదంటున్నారు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు. అభివృద్ధి పనులు చేపట్టేందుకు వివిధ శాఖల నుంచి ప్రతిపాదనలు స్వీకరించి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపడం తమ బాధ్యతని చెబుతున్నారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు వెళ్లిన తర్వాత అవసరమైన నిధుల్ని నేరుగా ఆయాశాఖలకు ప్రభుత్వం విడుదల చేస్తుందంటున్నారు. నిధులు విడుదలైన తర్వాత వాటిని ఖర్చు చేసే బాధ్యత ఆయాశాఖలదేనట. మారుమూల గ్రామాల అభివృద్ధి పథకం జిల్లాలో ప్రవేశపెట్టి దాదాపు సంవత్సరం పూర్తి కావస్తుంది. ఈ సంవత్సరకాలంలో ఏయే శాఖల ద్వారా ఎన్ని గ్రామాలలో మౌళిక సదుపాయాలు కల్పించారన్న సమాచారం అందించేవారు లేరు.

గ్రామీణ ప్రాంతాలలో చేపట్టిన పనుల వివరాలు, నిధులు విడుదల, ఏ మేరకు నిధులు ఖర్చు చేశారన్న సమాచారాన్ని ఇచ్చేందుకు ఒకరిపై ఒకరు చెప్పుకొంటూ తప్పించుకుంటున్నారు. ఈ

కొరవ 14వ పేజీలో

**అభివృద్ధి శూన్యం**



వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రకటించిన ప్రత్యేక పథకం సక్రమంగా అమలు జరగడం లేదు. నా నియోజకవర్గంలోని వెంకటగిరి, డక్కిలి, రాపూరు, కలువాయి మండలాలు అన్ని విధాలుగా అభివృద్ధి విషయంలో చాలా వెనుకబడి వున్నాయి. పై మండలాలోని గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కేటాయించిన నిధులు ఏమయ్యాయో తెలియడం లేదు.

**కురుగొండ్ల రామకృష్ణ, ఎమ్మెల్యే, వెంకటగిరి.**

**సంబంధిత శాఖలదే బాధ్యత**



జిల్లాలోని వెనుకబడిన మండలాల్లోని గ్రామాలలో అభివృద్ధి పనులు చేపట్టే బాధ్యత సంబంధిత శాఖలదే. డిఆర్‌డిఏ ఆయా శాఖలకు, ప్రభుత్వానికి మధ్య సమన్వయకర్తగా వ్యవహరిస్తుంది. గ్రామాల్లో చేపట్టాల్సిన పనులకు సంబంధించి సంబంధిత శాఖల నుంచి ప్రతిపాదనలు స్వీకరించి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి పంపుతాము. నిధులు కూడా ఆ శాఖలకే యిస్తాం.

**విజయచందర్, డిఆర్‌డిఎ పిడి.**



# భైరవ కోనలో ఆ శవ మెవరిది?

అడవిలో పడివున్న అస్థిపంజరం ఎవరిదనే విషయమై నిగ్గు తేల్చాల్సిన అధికారులు ఆ ప్రాంతం తమది కాదంటూ దోబూచులాడుతున్న ఘటన ఉదయగిరి మండలంలో చోటు చేసుకొంది. ఒక మహిళకు వచ్చిన పూనకం ఆధారంగా ఇది తెలియడంతో సంచలనం కల్గించింది. మహిళ ఇచ్చిన చిన్న ఆధారంగా నెల్లూరు, ప్రకాశం, జిల్లాల సరిహద్దు ప్రాంతమైన అర్ధపడియ అటవీప్రాంతం భైరవకోన గుహలో ఈ శవం పడివున్నా రెవిన్యూ, పోలీస్, అటవీ అధికారులు అక్కడకు వెళ్లిన దాఖలాలులేవు. రెండు జిల్లాల సరిహద్దు, దట్టమైన అటవీ ప్రాంతం కావడంతో ఈ ప్రాంతం తమది కాదంటే తమదికాదని ఇరు జిల్లాల అధికారులు మిన్నకుండిపోయారు. అయితే చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు మాత్రం తండోపతండాలుగా వెళ్లి చూస్తున్నారు. పాత కక్షలతో ఎవరైనా చంపి అక్కడ పడవేశారా? గుప్త నిధుల కోసం వెళ్లి పంపకాల్లో జరిగిన విభేదాల వల్ల హత్య చేశారా? అనే దానిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# హాస్టల్ విద్యార్థుల ఆకలి కేకలు

పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు, డ్రాప్ అవుట్స్‌ను నివారించేందుకు ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం అర్థాకలి పథకంగా మారింది. ఈ బాధ్యతలను గ్రామ పరిధిలో పొదుపులక్ష్మి గ్రూపు సభ్యులు, ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించడంతోపాటు రేషన్‌షాపుల ద్వారా బియ్యం సరఫరా చేస్తున్నారు. జిల్లాలో ప్రాథమిక పాఠశాలల్లో 3,570మంది, హైస్కూళ్లలో 1,67,638 మంది ఈపథకం క్రింద లబ్దిపొందుతున్నారు. పెరిగిన ధరల్లో నిర్వాహకులు విద్యార్థులకు సరైన ఆహారాన్ని అందించలేకపోతున్నారు. దీనికితోడు ప్రతినెల సక్రమంగా జీతాలు అందకపోవడం సమస్యగా మారింది. గతంలో ఒక్కో విద్యార్థికి 150 గ్రాముల భోజనం పెడుతుండగా, దీనిని 100 గ్రాములకు కుదించారు. దీంతో కడుపునిండా పిల్లలకు ఆహారం అందించలేకపోతున్నామని నిర్వాహకులు వాపోతున్నారు. మరోవైపు ఆయా పాఠశాలల్లో వంట చేసుకొనేందుకు సరైన వసతి లేకపోవడంతో నిర్వాహకులు ఇళ్లవద్ద భోజనం తయారు చేసుకొని వస్తున్నారు. అలాగే ఇతర జిల్లాల్లో గ్యాస్ సిలిండర్, వంట పాత్రలకు 5వేల రూపాయలు విడుదల చేసినా జిల్లాకు మాత్రం ఆ నిధులు అందలేదు. ఇన్ని అవాంతరాలు, సమస్యలు నడుమ పిల్లలకు సరైన తిండి దొరకని స్థితి ఏర్పడింది.

# బైపాస్ రైడర్లతో తిప్పలు

ఆర్టీసి ప్రవేశపెట్టిన బైపాస్ రైడర్ల వలన కొన్ని ప్రాంతాల్లోని వారికి మేలు జరుగుతున్నా గ్రామీణ ప్రాంతాల్లోని ప్రయాణీకులు మాత్రం ఇబ్బందులు పడుతున్నారు. ఆత్మకూరు ప్రాంతంలో 50 బస్సు సర్వీసులు బైపాస్ రైడర్ల పేరుతో తిరుగుతున్నా ప్రయాణీకులకు బస్సులు సమయానికి అందడం లేదు. పట్టణానికి 3కిలోమీటర్ల దూరంలో గల నెల్లూరుపాళెం బైపాస్ రోడ్డు మీదుగానే ఆర్టీసి బస్సులు అధికసంఖ్యలో తిరుగుతున్నాయి. ఆత్మకూరు నుంచి నెల్లూరు, ఉదయగిరి, కడప తదితర ప్రాంతాలకు ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుసర్వీసులు అంతంత మాత్రంగానే వున్నాయి. రైడర్ల పేరుతో తిరిగే బస్సులు నెల్లూరుపాళెం వద్ద ఆగిపోతున్నాయి. ఫలితంగా ఈ బస్సులను అందుకోవాలంటే ప్రయాణీకులు ఆత్మకూరు నుంచి ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది. రాత్రివేళల్లో అయితే ఆటోలు దొరక్క గంటల కొద్ది నిరీక్షించాల్సి వస్తోందని వాపోతున్నారు. ప్రయాణీకులు కొన్ని సందర్భాలలో ఆటోలను బాడుగకు మాట్లాడుకొని అధిక సొమ్ము చెల్లించి ప్రయాణించాల్సి రావడం వల్ల అదనపు భారం పడుతున్నాదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆర్టీసి అధికారులు ప్రయాణీకుల ఇబ్బందులను గమనించి బైపాస్ సర్వీసులు ఆత్మకూరు వచ్చి వెళ్లేలా చర్యలు చేపట్టాల్సి వుంది.

# కౌలు రైతులకు రుణాలు

ఇప్పటివరకు బ్యాంకులు, సహకార పరపతి సంఘాల ద్వారా రుణాలు పొందిన కౌలు రైతులకు నాన్ లోన్ ఫార్మర్లుగా గుర్తించి సహకార రుణాలు మంజూరు చేస్తున్నట్లు నాయుడుపేట వ్యవసాయశాఖ జెడి రెడ్డప్ప రాజు తెలిపారు. గ్రూపుసభ్యుల హామీతో పొలంతో సంబంధం లేకుండా రుణాలు అందజేస్తామన్నారు. కౌలు రైతులు రైతుమిత్ర గ్రూపుల ద్వారా బ్యాంకుల్లో పొదుపు చేయాలన్నారు. ఆదర్శ రైతుల కౌలు రైతులతో జాయింట్ అకౌంట్లను తెరవాలని సూచించారు. తమ పరిధిలో నాయుడుపేటలో 40, పెళ్లకూరులో 38, చిట్టమూరులో 47, వాకాడులో 30, కోటలో 34 మంది ఆదర్శ రైతులున్నారని తెలిపారు. 50 శాతం సబ్సిడితో జాతీయ ఆహార భద్రతామిషన్ ద్వార పైపు లైన్లు, వ్యవసాయ పరికరాలకు రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు. సబ్సిడీ ద్వారా ఎంసియు 1010 రకం 600 క్వింటాళ్లు, 34449 రకం 200 క్వింటాళ్లు, ఎడిటి రకం 300 క్వింటాళ్లు వచ్చాయన్నారు. ఒక్కో రైతుకు వందకిలోలు మూడు రూపాయల సబ్సిడితో విత్తనాలు అందజేస్తామని తెలిపారు.

# కార్డుల ఏరివేత సాగేనా?

జిల్లాలో చేపట్టిన బోగస్ కార్డుల ఏరివేత కార్యక్రమం ఫలితాన్నిస్తుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. ఈ ఏరివేత కార్యక్రమానికిగాను మొదట ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్సుల్లో 30వేల బోగస్ కార్డులు పడ్డాయి. రెండవ విడత చేపట్టిన సర్వే సక్రమంగా జరుగుతుందా అనేది అనుమానంగా వుంది. ఆగస్టు 10 నుంచి బోగస్ కార్డుల ఏరివేత, నిజమైన అర్హులను గుర్తించడం అనే అంశాల మీద సర్వే జరుగుతున్నది. దీనిలో భాగంగా నెల్లూరు డివిజన్‌లోని ఆత్మకూరు, వెంకటాచలం, గూడూరు డివిజన్‌లోని గూడూరు, కావలి డివిజన్‌లో కోవూరు, అల్లూరు మండలాల్లో సర్వే నిర్వహిస్తున్నారు. అంతవరకు బాగానే వున్నా మండలానికి 20 బృందాలుగా ఏర్పడిన కమిటీలలో వుండే అధికారుల పైనే అనుమానాలు రేకెత్తుతున్నాయి. ఆయా కమిటీలలో వుండే డిప్యూటీ తహశీల్దార్, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు అందరూ కొన్ని సంవత్సరాలుగా అక్కడే పని చేస్తున్నారు. వీరికి, రేషన్ షాపు డీలర్లకు మధ్య వున్న అవినాభావ సంబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అలాంటి సిబ్బంది బోగస్ కార్డులను ఏ మేరకు పట్టుకొంటారు అనే దానిపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.



నెల్లూరు నవాబుపేటలోని బివిఎస్ గర్ల్స్ హైస్కూలులో జరిగిన ఆగస్టు 15వ తేది వేడుకల్లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అమృతలాల్ జైన్, డాక్టర్ బి.వి.ఎస్.రవిశంకర్.


నెల్లూరు రాజీవ్‌భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సిటి కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ అనిల్‌కుమార్.


నెల్లూరు ఇందిరాభవన్‌లో స్వాతంత్ర్య సమరయోధులు దేవదానం, కాలేషాలను సన్మానిస్తున్న డిసిసి అధ్యక్షుడు ఎల్లసిరి గోపాలరెడ్డి, ప్రక్కన హుస్సేనీ, బాలసుధాకర్, చెంచలబాబు, ప్రవీణ్, అరుణమ్మ.


ఉత్తమ సేవలకుగాను ఆగస్టు 15వ తేది మంత్రి రామనారాయణరెడ్డి చేతులమీదుగా ప్రశంసా పత్రం అందుకొంటున్న నెల్లూరు జూబ్లీ హాస్పిటల్ డాక్టర్ ఆవుల రాజమ్మ.



## ఇస్తినమ్మా వాయినం...

టిఆర్ఎస్ తిరుగుబాటు నేత ఆలె నరేంద్ర మీద వున్న క్రిమినల్ కేసు ఉపసంహరించింది ప్రభుత్వం. వినాయక చవితి ఊరేగింపు సందర్భంగా ఒక పోలీసు అధికారి మీద దౌర్జన్యం చేశాడని గతంలో కేసు పెట్టారు. టిఆర్ఎస్ పార్టీలో తిరుగుబాట్లను రెచ్చగొట్టడంలో నరేంద్ర పోషించిన పాత్రకు సత్కారంగా ఈ కేసు తొలగించాడు ముఖ్యమంత్రి. పోలీసుల మీద దౌర్జన్యం కేసులు ఎత్తి వేయడం మంచిది కాదని ప్రభుత్వ న్యాయవాది మొత్తుకొన్నా ముఖ్యమంత్రి వినలేదట. నోములు నోచుకొనే ఆడవాళ్ళ ఇస్తినమ్మా వాయినం, పుచ్చుకొంటి వాయినమని చెప్పుకొన్నట్లుంది వీరిద్దరి వరస అంటున్నారు పోలీసు అధికారులు.

## క్లబ్బు గబ్బు...



కృష్ణాజిల్లా గుడివాడలోని ఒక క్లబ్బు కాంగ్రెస్ పార్టీని గబ్బు పట్టిస్తున్నది. మాజీ మంత్రులు పిన్నమనేని వెంకటేశ్వరరావు, కటారి ఈశ్వరకుమార్ల అండతో నడుస్తున్న ఈ క్లబ్బులో రాత్రిపగలు తేడా లేకుండా పేకాట నడుస్తున్నదట. ఈ క్లబ్బు వల్ల తమ కుటుంబాలు నాశనమైపోతున్నాయని మహిళలు గోల చేస్తున్నారు. తెలుగుదేశం ఎమ్మెల్యే "నాని" దీనిపై ఆందోళన జరుపుతున్నాడు. దానికి మాజీ మంత్రులిద్దరూ "క్లబ్బులో పేకాట కాకుండా చెమ్మా చెక్కా ఆడుతారా" అని గేలి చేశారట. తమ ప్రతాపం చాటడానికి ఆగష్టు 15తేది నాడు ప్రత్యేకంగా పేకాట పండుగ జరిపి, ఆటగాళ్లకు విస్కీ బ్రాందీలు బహిరంగంగా సరఫరా చేశారట. ఈ క్లబ్బు గబ్బుతో కృష్ణాజిల్లాలో కాంగ్రెస్ పార్టీ పరువు కృష్ణానది పాలైపోతున్నది.

## ఎవరికి మెంటల్



శాసనసభలో ఒకరినొకరు మెంటల్ అని తిట్టుకోవడం మామూలైపోయింది. చంద్రబాబు, రోశయ్యలిద్దరూ పదే పదే మెంటల్ గాళ్లని విమర్శించుకొంటున్నారు. రోశయ్య, నాగం జనార్దనరెడ్ల మధ్య కూడా ఈ మెంటల్ సంవాదం నడిచింది. రోజుకు ఒకసారైనా సభలో మెంటల్ అనే పదం విన్పడుతుండడంతో, చివరకు మాకు మెంటల్ వచ్చేట్లుందని వాపోతున్నారు ఎమ్మెల్యేలు.

## సర్వ "శిక్ష"



కడప జిల్లాకు చెందిన మంత్రి అహ్మదుల్లా వైఎస్ క్యాబినెట్‌లో ఒక జోకర్ వలె రాణిస్తున్నాడు. ఆయన అసెంబ్లీలో మాట్లాడే తీరుకు ముఖ్యమంత్రికే నవ్వాగలేదు. రాష్ట్ర గ్రంథాలయాల డైరెక్టర్ వెంకమ్మను విధుల నుంచి తప్పించడానికి అహ్మదుల్లా చేసిన ప్రయత్నం ముఖ్యమంత్రికి నవ్వు స్థానంలో కోపం తెప్పించింది. వెంకమ్మ నిజాయితీపరురాలు. గ్రంథాలయ శాఖలో అవినీతిపరుల మీద కొరడా ఝళిపించారు. దానితో ఆమె బాధితులు మంత్రి చెవులు కొరికి, ఆమె మీద చర్య తీసుకొనేట్లు చేశారు. దీనిపై సిఎం పేషీ అధికారులు ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారట. ఆయన మంత్రిని పిలిచి చీవాట్లు పెట్టడంతోపాటు ఆమెను మళ్లీ డైరెక్టర్‌గా కొనసాగించమని తాఖీదు పంపాడు. దానితో మంత్రి పని కుడితిలో పడ్డ ఎలుకలాగా మారింది. తనను చూసి తోటి మంత్రులే నవ్వుతారని వుడుక్కొంటున్నాడు. సర్వశిక్షా అభియాన్ అంటే సర్వ "శిక్ష" కాదన్న సంగతి ఆలస్యంగా తెలిసి వచ్చింది మంత్రిగారికి.



## భూమాపై ధీమా

ప్రజారాజ్యంలో కీలకస్థానంలో వున్న భూమా నాగిరెడ్డికి వల విసిరాడు ముఖ్యమంత్రి. ఆయన వర్గం మొత్తాన్ని కాంగ్రెస్‌లో చేర్చుకోబోతున్నారని వినికిడి. అందుకు అన్ని ఏర్పాట్లు జరిగిపోయాయి. భూమా ప్రత్యర్థి గంగుల ప్రతాప్‌రెడ్డిని బుజ్జగించే ముచ్చట కూడా జరిగిపోయిందట. భూమాకు కాంగ్రెస్ కండువా కప్పడం ఈ నెలాఖరులోపల జరిగిపోవడం ఖాయం. అయితే చిరంజీవి మాత్రం భూమా తనను వదలి పోడని చాలా ధీమాగా వున్నారు. భూమాకు తాను ఎక్కడలేని గౌరవం ఇచ్చాను కాబట్టి, తనను మోసం చేయడన్నది చిరు భావన. కానీ రాజకీయాలలో కృతజ్ఞతలు వుండవన్న నిజం ఆయనకు తెలియదు పాపం.

## వర్మ సంకటం



పరిటాల రవి నేపథ్యంలో అనంతపురం జిల్లా ఫ్యాక్షన్ చరిత్రను తెరకెక్కిస్తున్నాడు రామ్‌గోపాల్‌వర్మ. అందుకోసం ఒక స్క్రిప్ట్ కూడా సిద్ధం చేశాడు. అయితే పరిటాల రవి ప్రత్యర్థి మద్దెలచెరువు సూరిని రాష్ట్ర ప్రభుత్వం జైలు నుంచి విడుదల చేస్తుండడంతో ఆయన గొంతులో పచ్చి వెలక్కాయపడింది. రవిని హీరోగా చూపిస్తే సూరి కన్నెర్ర చేస్తాడని భయపడుతున్నాడు. సినిమాలో ఎవరి మీద మొగ్గు కనిపించినా ఇబ్బందులు తప్పవనే ఆందోళనతో అసలు సినిమా తీయాలా మానాలా అన్న ఆలోచనలో పడిపోయాడు రామ్ గోపాల్‌వర్మ. ఫ్యాక్షనిజం పవర్ ఏమిటో అర్థమౌతున్నది ఆయనకు.

## కాఫీ మంత్రి



నీటిపారుదల శాఖ మంత్రి పొన్నాల లక్ష్మయ్యను కాఫీ శాఖా మంత్రి అని ముద్దుగా పిలుచుకొంటున్నారు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. రాష్ట్రం మీద కరవు రక్కసి దాడి చేయడంతో అన్ని చోట్లా నీళ్లకు కటకటగా వుంది. ఎమ్మెల్యేలందరూ మంత్రిని కలిసి రిజర్వాయర్ల నుంచి నీళ్ల విడుదల చేయమని ఒత్తిడి తెస్తున్నారు. దీన్ని తట్టుకోలేని పొన్నాల, తనను కలవడానికి ఎవరొచ్చినా మీకు కాఫీ కావాలంటే ఇస్తాను, నీళ్ల మాత్రం అడగవద్దని నిక్కచ్చిగా చెప్పేస్తున్నాడు. దీనితో ఎమ్మెల్యేలు ఈయన కాఫీ మంత్రా నీళ్ల మంత్రా అని చిర్రుబుర్రులాడుతున్నారు.

## భాస్కర బూచి

కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులకు భాస్కర బూచి కంటి మీద నిద్రలేకుండా చేస్తున్నది. అసెంబ్లీలో కాంగ్రెస్‌కు చాలా స్వల్ప మెజార్టీ మాత్రమే వుండడంతో, ప్రతిపక్షం ఏదో ఒకరోజు తన ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెడుతుందన్న గిలి ముఖ్యమంత్రిని సతాయిస్తున్నది. దానితో ఎమ్మెల్యేలు కచ్చితంగా సభకు వచ్చి తీరాలని ఆదేశించారాయన. కానీ సగం మంది ఎమ్మెల్యేలకు అసెంబ్లీ అంటే బోర్. లాంఛనంగా ముఖం చూపించి వెళ్లిపోవడం అలవాటు. ఇటువంటి వారిని ఒక కంట కన్నేసి పెట్టే పని తన కార్యదర్శి భాస్కరశర్మకు అప్పచెప్పాడట ముఖ్యమంత్రి. ఆయన ఎమ్మెల్యేల జాబితా చేతిలో పెట్టుకొని ఎవరెవరు ఎప్పుడు వస్తున్నారు, ఎప్పుడు పోతున్నారని గుర్తులు పెడుతున్నాడట. తమ మీద భాస్కర శర్మ ముఖ్యమంత్రికి ఏ చాడీలు చెప్తాడో అని భయపడుతున్నారు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు. శర్మను ప్రసన్నం చేసుకోవడానికి నానా తంటాలు పడుతున్నారు. శర్మ మాత్రం వారికి చేతికి దొరకడమే లేదు.

# మహాలక్ష్మి వ్రతంతో సిరి సంపదలు



ఈ నెల 27తేది నుంచి సెప్టెంబర్ 11తేది వరకు మహాలక్ష్మి వ్రతం జరుపుకోవాల్సిన పవిత్ర దినాలు. శ్రావణ మాసంలో జరిగే వరలక్ష్మి వ్రతానికి, ఈ నెలలో జరిపే మహాలక్ష్మి వ్రతానికి చాలా తేడా వుంది. లక్ష్మీదేవి ప్రీతి కోసం జరిపే పూజలు, వ్రతాలు ఎన్నో వున్నాయి. వాటన్నిటిలోకి మహాలక్ష్మి వ్రతం పవిత్రమైనదని భవిష్య పురాణం చెప్తున్నది. భగవాన్ శ్రీకృష్ణుడు స్వయంగా తానే, యుధిష్టర మహారాజుకు ఈ వ్రత మహాత్యం గురించి చెప్పాడని పురాణాలు పేర్కొంటున్నాయి.

కౌరవులతో జరిగిన జూదం వల్ల తాను నష్టపోయిన రాజ్యాధికారం, సిరి సంపదలను తిరిగి రాబట్టుకోవడానికి తానే పూజలు చేయాలో చెప్పమని అడిగిన యుధిష్టరుడికి శ్రీకృష్ణుడు మహాలక్ష్మి వ్రతాన్ని వివరించాడని పురాణ కథనం. ఆర్థిక నష్టాలతో బాధపడే వారు, కీర్తిప్రతిష్ఠలు నష్టపోయినవారు ఈ వ్రతాన్ని ఆచరిస్తే మంచి ఫలితాలు వస్తాయని చెప్తారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, జార్ఖండ్ వంటి రాష్ట్రాలలో వరలక్ష్మి వ్రతం కంటే, మహాలక్ష్మి వ్రతానికే ప్రాధాన్యత ఇస్తారు.

వరలక్ష్మి వత్రం ఒక్కరోజుతో ముగుస్తుంది. ఇది మాత్రం 16 రోజులపాటు నిరవధికంగా జరుగుతుంది. బాద్రపద శుక్ల అష్టమితో మొదలు, కృష్ణ అష్టమితో పూర్తి చేస్తారు. ఈ 16 రోజుల పాటు, వ్రతం చేసేవారు తమ అంతరాత్మను, దేహాన్ని పరిశుద్ధంగా వుంచుకోవాలి. మాంసాహారం, అసత్య ప్రేలాపన పూర్తిగా పరిత్యజించాలి. చెడు అలవాట్లకు దూరంగా వుండాలి. ఈ 16 రోజులలో ఎవరి ఇంట్లో తన ఆరాధన జరుగుతుందో వారి ఇంటికి మహాలక్ష్మి స్వయంగా వస్తుందని నమ్మకం. లక్ష్మీదేవి అంటే సంపదలకు దేవత అని అర్థం. సంపద అంటే డబ్బు ఒక్కటే కాదు. కీర్తి, విజ్ఞానం, సాహసం, శక్తి, విజయం, ధాన్యం, వివేకం, అందం, ఆరోగ్యం, దీర్ఘాయిష్షు, సంతోషం, నీతి నియమాలు వంటివి కూడా సంపదల క్రిందే లెక్క లక్ష్మీదేవి ఆవాహనలో ఇవన్నీ సిద్ధిస్తాయని మన పూర్వీకుల విశ్వాసం. అందువల్ల వారు లక్ష్మీదేవిని అష్ట లక్ష్మిగా కొలిచారు.

శ్రీమన్నారాయణుడి పాద సేవలో తరించే రూపం - ఆదిలక్ష్మి. ఆమెను రమా అని పిలుస్తారు. ఆదినారాయణుడిని ఆదిలక్ష్మి సేవించడం అంటే, సమస్త సృష్టినీ లక్ష్మీదేవి కరుణిస్తున్నదని భావన. ధాన్యలక్ష్మి - సమృద్ధి అయిన పంటలకు, తద్వారా మానవాళి ఆహారానికి ప్రతీక. ధైర్యలక్ష్మి - మనషులకు వుండవల్సిన సాహసం, స్థిరమైన మనసులకు సంకేతం. సముద్ర మదనం సమయంలో ఆవిర్భవించిన దేవతామతల్లి పేరు గజలక్ష్మి. రెండు ఏనుగులు తన వెంట రాగా అమృత బాంఢాన్ని భువిపైకి తెచ్చిందని పురాణాల కథనం. అందువల్లనే మహాలక్ష్మి పూజలో ఏనుగు తల కల్గిన వినాయకుడికి కానీ, ఏనుగుల ప్రతిమలకు కానీ పూజ జరిపిస్తారు. గజలక్ష్మి మనల్ని అన్నిరకాల పీడలు, వేదనల నుంచి రక్షిస్తుందని విశ్వాసం.

తల్లి లక్ష్మీదేవిని ప్రార్థించే వారికి యోగ్యులైన సంతానం లభిస్తారని చెప్తారు. ఈ రూపంలో ఆ తల్లిని సంతాన లక్ష్మి అని పిలుస్తారు. చేపట్టిన ప్రతి పనిలో విజయాన్ని సిద్ధింపచేసే మాత పేరు - విజయలక్ష్మి. ధనలక్ష్మిని ప్రార్థించే వారికి డబ్బుతో పాటుగా ప్రకృతి సిద్ధమైన సిరి సంపదలన్నీ లభిస్తాయని చెప్తారు. విద్యాలక్ష్మిని పూజిస్తే, జ్ఞానము, వివేకము లభిస్తాయి.

ఈ ఎనిమిది రూపాలలోని లక్ష్మీదేవి సంయుక్త అవతారాన్ని ఆదిశక్తిగా కొలుస్తారు. ఆదిశక్తి అనుగ్రహం సిద్ధించిన వారికి ఈ లోకంలో దేనికీ కొరత అనేది వుండదు. మహాలక్ష్మి వ్రతంలో అన్ని రూపాయలలో లక్ష్మీదేవిని ప్రార్థిస్తారు. ఆదిశక్తిగా ఆరాధిస్తారు.

ఒక కలశాన్ని స్థాపించి, లక్ష్మీదేవి రూపంగా భావించి, 16 రోజులపాటు పూజించడమే మహాలక్ష్మి వ్రతం. ప్రతిరోజూ లక్ష్మి అష్టకం లేదా సహస్ర నామం పఠిస్తారు. తొమ్మిది రకాల తీపి పదార్థాలతో లక్ష్మీదేవికి నైవేద్యం పెడతారు. చివరి రోజు ముత్తయిదువలను పిలిచి తాంబూలంతో సత్కరిస్తారు. ఈ 16 రోజుల పాటు శుద్ధిగా లక్ష్మీదేవిని కొలిచిన వారికి సిరి సంపదలు సమృద్ధిగా లభిస్తాయని నమ్మకం.

## ట్రంకు రోడ్డు కబుర్లు

### నేను మహానటుడ్ని కాదు



నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే వివేకానందరెడ్డి తన వేషభాషలతో అసెంబ్లీలో వున్నా, నెల్లూరు నగరంలో వున్నా అందరినీ ఆకట్టుకొని తరచూ వార్తలలోని వ్యక్తి అవుతుంటారు. నెల్లూరు ప్రెస్ ఫొటోగ్రాఫర్లకైతే చిత్రవిచిత్రమైన ఫోజులిచ్చి మరుసటిరోజు ఏదోలా వాటిని పత్రికల్లో వచ్చేట్లు చేసుకొంటారు. అటువంటి వివేకానందరెడ్డి ఆగష్టు 15తేది కార్పొరేషన్ ఆఫీసులోని మేయర్ ఛాంబర్‌లో మంచి చర్చలో మునిగి వుండగా ఓ పత్రిక ఫోటోగ్రాఫర్ ఆయన యాక్షన్ స్టిల్ కావాలన్నాడు. అకస్మాత్తుగా తాను మాట్లాడుతున్న విషయానికి బ్రేకు పడడంతో కవర్ చేసుకోను నేనేమైనా ఎన్టీ రామారావునా, అక్కినేని నాగేశ్వరరావునా? సింగిల్ టేక్‌లో ఓకే చెప్పడానికి... నేనిప్పటికి జూనియర్ నటుల మాదిరి షాట్ ఓకే కాను నాలుగైదు టేకులు తీసుకొంటానని చెప్పుకొచ్చారు. ఆ తర్వాత వివేకా ఆ ఫోటోగ్రాఫర్‌కు ఒకటికి బదులు పది ఫోజులిచ్చి సంతోషపెట్టారు.

### గ్లామర్ నారాయణను దెబ్బతీసిన వరుణుడు



వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంత్రివర్గంలోని మంత్రులలో పురపాలకశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డిది ప్రత్యేకశైలి. తలకు రంగు వేసినా అది తెలియకుండా కవర్ చేసుకొంటారు. నిత్యం గడ్డం చేసుకొని నీట్‌గా కనపడడంతోపాటు ఇస్త్రీ చెదరని క్రీంకలర్ బట్టలు ధరించి కనపడుతుంటారాయన. ఆగష్టు 15తేది నెల్లూరు పోలీస్ పేరేడ్ గ్రౌండ్‌లో జాతీయజెండా ఆవిష్కరణకు నెహ్రూ మెడ క్రీమ్‌కలర్ కొత్త సూట్ ధరించి కారు దిగారాయన. అంతే... జోరున వర్షం పడ నారంభించింది. అధికారులు గొడుగు తెచ్చేలోపు ఆయన తడచిపోయారు. ఇలానే పోలీస్ గౌరవ వందనం స్వీకరించడంతోపాటు, తడచిన బట్టలలోనే జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి పనులపై అధికారులు తయారు చేసిన నివేదికను చదవను గంట పట్టిందాయనకు. మొత్తం మీద పంద్రాగస్టున వరుణుడు పగబట్టి రామనారాయణరెడ్డి గ్లామర్‌ను దెబ్బతీశాడని ఆయన సన్నిహితులు వాపోవడం కనిపించింది.

### జాతిపితను మరిచారు



ఆగష్టు 15 తేదీన నాయకులకు, అధికారులకు ఎన్ని ముఖ్య పనులున్నా జాతీయ పతాకావిష్కరణ ఆతర్వాత జాతిపిత గాంధీజి విగ్రహానికి పూలమాలలు వేసి గౌరవించడం రివాజు. నెల్లూరు గాంధీబొమ్మ సెంటర్‌లోని గాంధీజి విగ్రహానికి ప్రతి యేడాది నాయకులు, అధికారులు పోటీలు పడి పూలమాలలు వేసి ఆయన ముఖారవిందం జనానికి కనపడకుండా చేసేవారు. ఈ సారి ఏమయ్యిందో ఏమో నగరంలోనే వుండిన పురపాలక మంత్రి రామనారాయణరెడ్డి గానీ, ఎమ్మెల్యేలు, జిల్లా కలెక్టర్, ఎస్పీలలో ఏ ఒక్కరూ గాంధీబొమ్మ వద్దకే రాలేదు. వీరు వస్తారని కార్పొరేషన్ సిబ్బంది సిద్ధం చేసిన పూల మాలలు సాయంత్రానికి ఎండిపోయాయి. ఆర్యవైశ్య సంఘం వేసిన ఒకే ఒక్క మాలతో స్వాతంత్ర్య దినోత్సవం రోజు జాతిపిత సర్దుకోకతప్పని పరిస్థితి కల్పించారు మహాఘనత వహించిన నాయకులు, అధికారులు.

### ఆయన రూటే వేరు



జిల్లా రాజకీయాల్లో జడ్పీ ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి ప్రత్యేక పంథాలో నడుస్తున్నారు. ఆయన ఒకప్పటి గాడ్‌ఫాదర్లు 'ఆనం బ్రదర్స్' మోసం చేయడంతో వారితో దూరంగా వుంటున్నారు. తనలాగా ఆనం బ్రదర్స్ చీట్ చేసిన నెల్లూరు సిటీ నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ అనిల్‌కుమార్ ఏర్పాటు చేస్తున్న కార్యక్రమాలకు జడ్పీఛైర్మన్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. 15తేది నెల్లూరు మూడవ డివిజన్‌లో అనిల్ నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొన్న కాకాణి, అనిల్‌కు తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. గెల్చిన వారే జనంలో వుండడం లేదు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన అనిల్ నిత్యం ఏదో ఒక కార్యక్రమం చేపట్టడం సంతోషకరమన్నారు. జడ్పీఛైర్మన్ బహిరంగ మద్దతుకు 'అనిల్' ఉబ్బితబ్బిబ్బయ్యాడు.

# 43వ డివిజన్‌లో సవాలక్ష సమస్యలు!

నెల్లూరు నగరంలో రోజురోజుకు త్రాగునీటి ఎద్దడి తీవ్రమవుతుంది. సకాలంలో వర్షాలు కురవకపోవడం, భూగర్భజలాలు అడుగంటి పోవడం వల్ల త్రాగునీటి సరఫరాకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. వున్న నీటి లభ్యతను కార్పొరేషన్ అధికారులు సక్రమంగా నగరంలోని అన్ని డివిజన్లకు వినియోగించలేక పోతున్నారు. నగర ప్రజలు వేలాది రూపాయలను ఖర్చుచేసి బయట మార్కెట్లో త్రాగునీటి క్యాన్లను కొనుగోలుచేసి దాహార్తి తీర్చుకుంటున్నారు.

43వ డివిజన్‌లో త్రాగునీటి కోసం ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. త్రాగునీటి సమస్యతోపాటు, డ్రైనేజి కాల్వల నిర్మాణం, పారిశుధ్యం తదితర సమస్యలతో ఈ డివిజన్ ప్రజలు సతమతమవుతున్నారు. 43వ డివిజన్ నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన వేలూరు చినపెంచలయ్య కార్పొరేటర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ డివిజన్ పరిధిలో జెండావీధి కొంతభాగం, కామాటి వీధి, బొందిలివీధి తదితర ప్రాంతాలొస్తాయి. ఐదు వేల ఓటర్లు కలిగివున్న ఈ డివిజన్‌లో ఇరుకైన రోడ్లు అధికంగా వున్నాయి. ఈ రోడ్లను సిమెంటు రోడ్లుగా మార్చాలని అనేక దఫాలుగా స్థానిక ప్రజలు అధికారులు, స్థానిక కార్పొరేటర్‌ను కలసి విజ్ఞప్తి చేసినా ఫలితం కానరాలేదు.

మునిసిపల్ కార్పొరేషన్‌లో అధికార పక్షానికి చెందిన కార్పొరేటర్ అయినప్పటికీ డివిజన్‌ను అన్నివిధాల అభివృద్ధి చేయడంలో బాగా వెనుకబడిపోయాడు. కేవలం కాంగ్రెస్ పార్టీ తరపున నిర్వహించే సభలు, సమావేశాలు ఇతర కార్యక్రమాలలో పాల్గొనేందుకే అధిక సమయం కేటాయించి డివిజన్‌లోని సమస్యల గురించి అసలు పట్టించుకోవడం మరచిపోయాడు. కార్పొరేటర్‌గా ఎన్నికై దాదాపు నాలుగు సంవత్సరాలు కావస్తుంది. ఈ నాలుగు సంవత్సరాలలో డివిజన్‌లో పర్యటించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకొని, అందుకు అవసరమైన పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు తయారుచేయాలి. అయితే ఈ కార్పొరేటర్ ఆ దిశగా ఎటువంటి కృషి చేయడం లేదు. ఈ క్రమంలో 43వ డివిజన్‌లో జరిగిన అభివృద్ధి పనులు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై స్థానికులు వెల్లడించిన అభిప్రాయాలను ప్రక్కనిస్తున్నాం.



### సిమెంటు రోడ్లు నిర్మించాలి!

డివిజన్ పరిధిలో వున్న అన్ని ప్రాంతాలలోని రోడ్లు చాలా ఇరుకుగా వున్నాయి. ఇటువంటి ఇరుకైన రోడ్లను సిమెంటు రోడ్లుగా మారిస్తే అందరికీ ఉపయోగంగా వుంటుంది. అలాగే డ్రైనేజీ కాల్వల నిర్వహణ కూడా చాలా అధ్వాన్నంగా వుంది. కొద్దిపాటి వర్షం వచ్చినా మురికినీరంతా రోడ్లపైకి చేరిపోతుంది.

-ఎ.బాలగోపాల్



### పారిశుధ్యం మెరుగుపర్చాలి!

డివిజన్‌లో పారిశుధ్యం చాలా అధ్వాన్నంగా వుంది. వీధులలో వేసిన చెత్తాచెదారాన్ని ప్రతిరోజు మునిసిపల్ కార్పొరేషన్ సిబ్బంది తొలగించడం లేదు. చెత్తాచెదారం కుళ్లిపోయి భరించరాని దుర్వాసన వస్తుంది. కుళ్లిన చెత్తలో కుక్కలు, పందులు స్వైరవిహారం చేస్తున్నాయి.

-సిహెచ్.బాబు



వీధుల్లో పేరుకపోయిన చెత్తాచెదారం



దుస్థితిలో డ్రైనేజి.

**అవినీతి కథ**

# ఎపిఐఐసిలో కమీషన్ల రాజ్యం!




నెల్లూరులోని ఎపిఐఐసి కార్యాలయం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక ఆర్థిక మండళ్ల ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మౌలిక సదుపాయాల కల్పన సంస్థలో పనిచేసే అధికారులకు కాసుల వర్షం కురిపిస్తుంది. పరిశ్రమల ఏర్పాటుకోసం భూములు కేటాయించిన నాటి నుంచి ఈ సంస్థ అధికారులు ఆయా ప్రాంతాలలో మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యత స్వీకరిస్తారు. పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి కనీస మౌలిక సదుపాయాలు కల్పించిన తర్వాతనే సంబంధిత కంపెనీలు పనులు ప్రారంభిస్తాయి. ఈ సదుపాయలు కల్పించే క్రమంలో భారీస్థాయిలో అవినీతి, అక్రమాలు చోటుచేసుకొంటున్నాయి.

ప్రస్తుతం జిల్లాలోని నాయుడుపేట మండలం మేనకూరు సమీపంలో ప్రత్యేక ఆర్థిక మండలి ఏర్పాటు కానుంది. ఈ సెజ్‌కు దాదాపు 2500 ఎకరాల భూములు అవసరమని భావించి భూసేకరణ కూడా చేయడం పూర్తయ్యింది. సెజ్ ఏర్పాటుకు సేకరించిన భూములను చదును చేసి మౌలిక సదుపాయాలు కల్పించే బాధ్యతను ఆంధ్రప్రదేశ్ మౌలిక సదుపాయాల కల్పనా సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించడం జరిగింది. అంతర్గత రోడ్లు, విద్యుత్ సరఫరా, నీటి వసతి తదితర సదుపాయాలు కల్పించే ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రత్యేక ఆర్థికమండళ్లతోపాటు చిన్న పరిశ్రమలను ఏర్పాటు చేసుకొనేందుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు కూడా ఈ సంస్థకు చెందిన భూములు, ప్లాట్లను కేటాయించాల్సి వుంటుంది.

కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టి భారీ పరిశ్రమలను ఏర్పాటుచేసే పారిశ్రామికవేత్తలను తప్ప ద్వితీయ శ్రేణికి చెందిన పారిశ్రామికవేత్తలను వివిధ రకాలుగా కమీషన్ల కోసం పీడిస్తుంటారు.

**నెల్లూరు ఎపిఐఐసి కార్యాలయంలో లంచాలిచ్చినవారి ఫైళ్లే చకచకా కదులుతున్నాయి.**

ఈ సంస్థ యాజమాన్యంలోని భూములను పరిశ్రమల ఏర్పాటుకు కేటాయించాలంటే ముందుగా సంబంధిత కార్యాలయ అధికారులకు ముడుపులు సమర్పించుకోవాలి. లేకుంటే భూములను కేటాయించేందుకు నిరాకరిస్తుంటారు. ఈ సంస్థ అధికారులు, సిబ్బంది అవినీతి, అక్రమాల కారణంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకు రావడం లేదు. దీనివల్ల అనుకొన్నంతగా జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి జరగడం లేదు. ప్రభుత్వం కూడా ఈ సంస్థపై దృష్టి సారించకపోవడంతో అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు.

కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టి సెజ్‌లు, ఇతర పరిశ్రమలను ఏర్పాటుచేసే బహుళజాతి సంస్థలకు మాత్రమే రెడ్‌కార్పెట్ పరచి ఈ సంస్థ అధికారులు స్వాగతం పలుకుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కారుచౌకగా భూములు తీసుకున్న ఈ సంస్థ అధికారులు పరిశ్రమలను ఏర్పాటుచేసే వారికి అధిక ధరలకు లీజుకు ఇస్తుంటారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు భారీస్థాయిలో గండి పడుతుంది. లీజు రూపంలో వచ్చిన సొమ్ముతో అధికారులు లక్షాధికారులవుతున్నారు.

గత సంవత్సరం నెల్లూరు నగరంలో కోటి రూపాయలు విలువ చేసే స్థలాలను లక్షా 50 వేల రూపాయలకు బయట వ్యక్తులకు విక్రయించారు. తక్కువ ధరకు భూములను విక్రయించడం ద్వారా లక్షలాది రూపాయలు ఎ.పి.ఐ.ఐ.సి అధికారులకు ముడుపులు అందాయని ఆరోపణలు వచ్చాయి. ఈ సంస్థ అధికారులపై ఆరోపణలు వెల్లువెత్తినప్పటికీ ఆ శాఖ ఉన్నతాధికారుల్లో ఎటువంటి స్పందన కానరాలేదు. నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సంబంధించి ఈ సంస్థ జోనల్ కార్యాలయాన్ని నెల్లూరు దర్గామిట్టలో ఏర్పాటుచేసి వున్నారు. ఈ సంస్థ కార్యకలాపాలను పర్యవేక్షించే జోనల్ అధికారి ఎప్పుడూ కార్యాలయంలో అందుబాటులో వుండరు. నిత్యం క్యాంపుల పేరుతో హైదరాబాద్‌కు వెళ్లారని సిబ్బంది చెబుతుంటారు.

ఆంధ్రప్రదేశ్ పరిశ్రమల మౌలిక సదుపాయాల కల్పన సంస్థలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి పరిస్థితులు చక్కదిద్దితే మన జిల్లా పారిశ్రామికంగా అభివృద్ధి చెందే అవకాశం వుంటుంది.

15వ పేజీ కొరవ

**2009 కావలి నియోజకవర్గ ఓట్ల వివరాలు**

| బూత్ నెం | పోలింగ్ కేంద్రం | పోలైన ఓట్లు | కాంగ్రెస్ | టిడిపి | పిఆర్‌పి |
|---|---|---|---|---|---|
| 172 | ధర్మవరం | 955 | 451 | 429 | 49 |
| 173 | వెలుపోడు | 556 | 231 | 299 | 10 |
| 174 | వెలుపోడు | 538 | 321 | 200 | 5 |
| 175 | దామవరం | 914 | 367 | 476 | 48 |
| 176 | దామవరం | 802 | 270 | 481 | 40 |
| 177 | అనంతవరం | 878 | 203 | 366 | 276 |
| 178 | ఉలవపాళ్ల | 1076 | 269 | 384 | 381 |
| 179 | కొత్తపల్లి కౌరుగుంట | 588 | 230 | 301 | 50 |
| 180 | కొత్తపల్లి కౌరుగుంట | 397 | 121 | 148 | 107 |
| 181 | దగదర్తి | 865 | 361 | 439 | 41 |
| 182 | దగదర్తి | 853 | 317 | 471 | 38 |
| 183 | దగదర్తి | 643 | 185 | 371 | 69 |
| 184 | దగదర్తి | 886 | 368 | 447 | 49 |
| 185 | చెన్నూరు | 757 | 176 | 390 | 127 |
| 186 | చెన్నూరు | 744 | 161 | 378 | 111 |
| 187 | చెన్నూరు | 526 | 145 | 248 | 112 |
| 188 | చెన్నూరు | 615 | 157 | 170 | 267 |
| 189 | తిరువీధిపాడు | 268 | 134 | 121 | 9 |
| 190 | తురిమెర్ల | 737 | 290 | 320 | 97 |
| 191 | తురిమెర్ల | 722 | 300 | 304 | 84 |
| 192 | పెదపుత్తేడు | 536 | 105 | 231 | 188 |
| 193 | పెదపుత్తేడు | 284 | 95 | 118 | 62 |
| 194 | పెదపుత్తేడు | 351 | 126 | 117 | 102 |
| 195 | పెదపుత్తేడు | 558 | 170 | 309 | 65 |
| 196 | పెదపుత్తేడు | 637 | 167 | 380 | 72 |
| 197 | పెదపుత్తేడు | 298 | 64 | 214 | 13 |
| 198 | యలమంచిపాడు | 451 | 126 | 256 | 48 |
| 199 | ఊసగుంటపాళెం | 439 | 161 | 200 | 67 |
| 200 | చౌటపాడు | 585 | 126 | 438 | 10 |
| 201 | సింగపేట | 690 | 305 | 319 | 49 |
| 202 | సింగపేట | 712 | 334 | 317 | 39 |
| 203 | సింగపేట | 514 | 297 | 172 | 27 |
| 204 | అల్లూరుపేట | 527 | 209 | 270 | 35 |
| 205 | అల్లూరుపేట | 554 | 223 | 264 | 45 |
| 206 | అల్లూరుపేట | 739 | 227 | 432 | 63 |
| 207 | అల్లూరుపేట | 743 | 270 | 390 | 48 |
| 208 | అల్లూరుపేట | 561 | 159 | 316 | 62 |
| 209 | అల్లూరుపేట | 578 | 182 | 315 | 59 |
| 210 | అల్లూరుపేట | 591 | 317 | 201 | 44 |
| 211 | అల్లూరు | 692 | 263 | 329 | 87 |
| 212 | అల్లూరు | 884 | 311 | 434 | 107 |
| 213 | అల్లూరు | 497 | 197 | 187 | 97 |
| 214 | అల్లూరు | 561 | 203 | 228 | 111 |
| 215 | అల్లూరు | 579 | 233 | 246 | 78 |
| 216 | అల్లూరు | 643 | 251 | 261 | 109 |
| 217 | అల్లూరు | 724 | 313 | 246 | 143 |
| 218 | అల్లూరు | 702 | 503 | 139 | 29 |
| 219 | అల్లూరు | 911 | 453 | 385 | 52 |
| 220 | ఇస్కపల్లి | 635 | 84 | 511 | 26 |
| 221 | ఇస్కపల్లి | 645 | 101 | 478 | 34 |
| 222 | ఇస్కపల్లి | 884 | 181 | 493 | 184 |
| 223 | ఇస్కపల్లి | 248 | 15 | 151 | 76 |
| 224 | శంభునిపాళెం | 882 | 150 | 490 | 194 |
| 225 | ఇస్కపల్లి | 441 | 1 | 428 | 4 |
| 226 | ఇస్కపల్లి | 368 | 211 | 109 | 40 |
| 227 | ఇస్కపల్లి | 923 | 30 | 837 | 28 |
| 228 | ఇస్కపల్లి | 915 | 4 | 900 | 3 |
| 229 | తూర్పు గోగులపల్లి | 851 | 311 | 446 | 71 |
| 230 | తూర్పు గోగులపల్లి | 854 | 329 | 431 | 62 |
| 231 | పడమర గోగులపల్లి | 939 | 342 | 523 | 47 |
| 232 | పురిటి | 658 | 178 | 339 | 112 |
| 233 | పురిటి | 579 | 245 | 250 | 71 |
| 234 | పురిటి | 494 | 135 | 195 | 139 |
| 235 | ఇందుపూరు | 776 | 238 | 412 | 95 |
| 236 | ఇందుపూరు | 808 | 218 | 434 | 133 |
| 237 | నార్త్ మోపూరు | 497 | 148 | 228 | 97 |
| 238 | నార్త్ మోపూరు | 834 | 198 | 469 | 131 |
| 239 | నార్త్ మోపూరు | 967 | 207 | 570 | 140 |
| 240 | నార్త్ మోపూరు | 913 | 331 | 404 | 135 |
| 241 | టీరంగుంట | 1023 | 345 | 458 | 191 |
| 242 | ఛత్రకాగొల్లు | 818 | 349 | 433 | 14 |
| 243 | గ్రద్దగుంట | 771 | 280 | 430 | 38 |
| మొత్తం | | 1,54,690 | 50,192 | 69,219 | 27,352 |

## మదపిచ్చికీ...

16వ పేజీ కొరవ

తీసుకొని, నాతో స్నేహం చేయమని చెప్తే తప్పేమి వుందని, ఆ తల్లితండ్రులనే గద్దించాడట. దానితో పాపం వారు ఆ అమ్మాయి చదువు మాన్పించి వేసినట్లు తెలుస్తున్నది.

ఇటువంటి మదపిచ్చి పట్టిన దుర్మార్గులకు రాజకీయ మద్దతు లభించడం దానికి భయపడి పోలీసులు చేతగానివారి వలె వదిలి వేయడం దారుణమైన విషయం. ఆ పోలీసుల చెల్లెళ్లకో, కూతుర్లకో ఈ అవమానం ఎదురైతే ఇట్లనే వూరుకుంటారా? ఎమ్మెల్యే సిఫార్సు వుంటే ఎవరు ఏ నేరం చేసినా తప్పుకాదని చెప్పడం పోలీసుల ఉద్దేశమా? పవిత్రమైన అధ్యాపక వృత్తిలో వుంటూ, కన్నబిడ్డల వలె చూసుకోవాల్సిన విద్యార్థినుల జీవితాలను పాడు చేస్తున్న ఇటువంటి దుర్మార్గులను నడివీధిలో చెట్టుకు కట్టేసి కొట్టినా పాపం లేదు. ఇటువంటి నీచులకు మద్దతు పలుకుతున్న రాజకీయవాదులకు, పోలీసధికారులకు కూడా అదే శాస్తి జరిగే రోజు ఎప్పుడొస్తుందా అన్పిస్తున్నది. జిల్లా కలెక్టర్ వంటి వున్నతాధికారులైనా జోక్యం చేసుకొని ఈ మద పిచ్చిగాళ్లకు తగిన బుద్ధి చెప్పకూడదా?

## ప్రభువు పాలన

మొదటి పేజీ కొరవ

కరుణించాడని, తనతోపాటు రాష్ట్రానికి వానలు వంపాడని గర్వంగా ప్రకటించాడు. అయితే ఆ ప్రభువు దాదాపు మూడు నెలల పాటు ఆంధ్ర ప్రదేశ్‌కు వానలు పంపాలన్న విషయం మరిచి పోయాడు. అయినాసరే వైఎస్‌లో ఏదో నమ్మకం వుంది. కొంచెం ఆలస్యంగా అయినా వానలు పడుతాయని, అధిక భాగం రాష్ట్రంలో కరవు పరిస్థితులు తొలగి పోతాయని ఆశ పడుతున్నాడు. ప్రభువు పాలనలో కరవు కాటకాలనే ప్రచారం జరిగితే తనకు అవమానంగా భావిస్తున్నాడు. కరవు జిల్లాలు, మండలాల గుర్తింపులో ఆలస్యానికి అదే కారణమని ఖచ్చితంగా చెప్పవచ్చు.

అయితే లౌకికరాజ్యంలో ప్రభువు పాలన వంటి మూఢ నమ్మకాలకు ప్రజలను గురిచేయడం ఎంత వరకు సమంజసం అన్నది ప్రశ్న. ఆయన నమ్మకాల కోసం నెలల తరబడి రైతాంగాన్ని ఆదుకొనే చర్యలను వెనక్కు నెట్టడం న్యాయమా అన్నది చర్చ. వైఎస్ ఆశపడ్డట్లు గత వారంరోజులుగా రాష్ట్రంలో వానలు పడుతున్నాయి. అయితే వీటి వల్ల రైతాంగానికి పెద్దగా ఉపయోగం వుండదు. నాగార్జునసాగర్, సోమశిల, శ్రీశైలం వంటి రిజర్వాయర్లలో నీరు చేరితే తప్ప పంటలు పండవు. అది ఈ ఏడాది జరిగే అవకాశం చాలా తక్కువ. నైరుతి రుతుపవనాల గడువు ఈ నెలాఖరుకు ముగిసిపోతుంది. ఈ వారం పదిరోజులు వానలు పడినా కర్నాటక, మహారాష్ట్ర ప్రాజెక్టులను దాటుకొని మనకు నీళ్లు ఎంతమాత్రం వస్తాయన్నది సందేహం. సెప్టెంబర్ నుంచి మొదలయ్యే ఈశాన్య రుతుపవనాల వల్ల ఈ రిజర్వాయర్లకు నీరు రాదు. ఆ వానలు కోస్తా జిల్లాలకు మాత్రమే పరిమితం. ప్రకాశం బ్యారేజ్ వంటి వాటికి మాత్రమే ఈశాన్య రుతుపవనాల ప్రయోజనం. ఏది ఏమైనా తన దైవభక్తి, తాను దేముడి దూతనన్న భ్రమతో రాజశేఖర్‌రెడ్డి కరవు ప్రకటన విషయంలో తప్పు చేస్తున్నాడు. దాని వల్ల రైతాంగం నష్టపోతున్నది.

## కేంద్రంలో మంత్రిత్వం

మొదటి పేజీ కొరవ

తిస్తే, ఆయన్ను రాజ్యసభ సభ్యుడిగా ఎంపిక చేసి, కేంద్రంలో విలువైన మంత్రి పదవి ఇప్పిస్తానని బేరం పెట్టారట. ప్రజారాజ్యం ఎమ్మెల్యేలు కొందరి ద్వారా ఈ సందేశాన్ని చిరంజీవికి చేర్పించారు. ప్రజారాజ్యం ఎమ్మెల్యేలు మొత్తంగా తనతో కలిసిపోతే, అసెంబ్లీలో కాంగ్రెస్ బలం బాగా పెరుగుతుంది. మంత్రిపదవులు రాలేదనే అసంతృప్తితో చిటపటలాడుతున్న డిఎల్.రవీంద్రరెడ్డి, జెసి.దివాకర్‌రెడ్డి, జానారెడ్డి, మర్రి శశిధర్‌రెడ్డి, పి.విష్ణువర్ధన్‌రెడ్డి, ఏరాసు ప్రతాప్‌రెడ్డి, శంకరరావు, కాటసాని రామభూపాలరెడ్డి, ఆదాల ప్రభాకర్ రెడ్డి, ఉత్తమకుమారరెడ్డి, పి.కిష్టారెడ్డి వంటి పాతిక మంది కాంగ్రెస్ సీనియర్ ఎమ్మెల్యేలు భవిష్యత్తులో తనను ఇక్కట్లపాలు చేయవచ్చునన్న భయం ముఖ్యమంత్రిలో అంతర్గతంగా వుంది. ఆ గిలితోనే ఆయన తెలుగుదేశం, టిఆర్ఎస్ వంటి పార్టీల నుంచి ఎమ్మెల్యేలను లాక్కోవాలని చూస్తున్నాడు. చిల్లరమల్లర ప్రయత్నాల కంటే, ఏకమొత్తంగా ప్రజారాజ్యం పార్టీని విలీనం చేసుకొంటే రానున్న ఐదేళ్లపాటు ధీమాగా వుండి పోవచ్చునన్నది ముఖ్యమంత్రి వ్యూహం.

చిరంజీవి కూడా ఈ ప్రతిపాదనను మనసుపెట్టి ఆలోచన చేస్తున్నాడని వినికిడి. పైకి ఏమి మాట్లాడినా అంతర్గతంగా ఆయనలో తన పార్టీని ఐదేళ్లపాటు కొనసాగించి, వచ్చే ఎన్నికలలో పోటీకి సిద్ధం చేయగలనన్న నమ్మకం లేదు. ఒకరొకరుగా జారిపోతున్న నేతలను నిలువరించడం ఆయన తరం కావడం లేదు. ఎమ్మెల్యేలు వలస మొదలు పెడితే అసలుకే మోసం వస్తుంది. అందువల్ల గౌరవంగా కాంగ్రెస్‌లో విలీనమై కేంద్రంలో మంత్రిత్వం ద్వారా రాజకీయ అధికారాన్ని పొందితే తప్పేమిటన్న వాదనకు చెవి ఇస్తున్నాడు చిరంజీవి. ఆయన ఆ నిర్ణయం తీసుకొంటే మొత్తం 18 మంది ఎమ్మెల్యేలు కూడా జై కొడతారన్నది నిజం. ప్రజారాజ్యం ఎమ్మెల్యేలలో నలుగురైదుగురికి తప్ప తతిమా వారెవ్వరిలోనూ తమ పార్టీ భవిష్యత్తు మీద నమ్మకం లేదు. ప్రతిపక్షంలో కొనసాగితే, అధికారుల దగ్గర పనులు జరగవని, తాము ఎమ్మెల్యేలుగా వుండి కూడా వృధా అని బాధపడుతున్నారు. చిరంజీవి ఏకమొత్తంగా పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయడానికి ఒప్పుకొంటే, వారికి మహదానందం కల్గుతుంది. రానున్న ఒకటి రెండు వారాలలోనే ఈ విషయమై సానుకూల నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని పరిశీలకుల వూహ. ప్రారంభమైన ఏడాది లోపల అంతరించిపోయిన పార్టీగా ప్రజారాజ్యం ఒక చరిత్ర సృష్టించబోతున్నది.

## అభివృద్ధి నిధులేమయ్యాయి

5వ పేజీ కొరవ

పథకంపై జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ లేకపోవడాన్ని ఆసరా చేసుకొన్న అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. కోట్ల రూపాయల నిధుల విడుదలవుతున్నా వాటి గురించి పట్టించుకొనే నాథుడే లేకుండా పోవడంతో ఈ పథకం అమలులో లోటు పాట్లను చర్చించే అవకాశమే లేకుండాపోయింది. కోట్ల రూపాయల నిధులు వ్యయం చేసి మారుమూల గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం శ్రీకారం చుట్టినా గ్రామీణ ప్రాంతాలలో మాత్రం అభివృద్ధి కానరావడం లేదు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్, సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గ శాసన సభ్యులు స్పందించి ఈ పథకం నిర్వీర్యం కాకుండా కృషి చేస్తే బాగుంటుంది.

### 2009 కావలి నియోజకవర్గ ఓట్ల వివరాలు

| బూత్ నెం | పోలింగ్ కేంద్రం | పోలైన ఓట్లు | కాంగ్రెస్ | టిడిపి | పిఆర్‌పి |
|---|---|---|---|---|---|
| 1 | బుదంగుంట | 685 | 231 | 237 | 185 |
| 2 | బుదంగుంట | 574 | 257 | 130 | 40 |
| 3 | చౌదరిపాళెం | 527 | 99 | 376 | 43 |
| 4 | కొత్తపల్లి | 602 | 153 | 230 | 141 |
| 5 | కొత్తపల్లి హరిజనవాడ | 460 | 102 | 185 | 97 |
| 6 | చింతలపాళెం | 915 | 173 | 275 | 198 |
| 7 | చలంచర్ల | 1107 | 228 | 669 | 173 |
| 8 | పెద్దవరం | 291 | 29 | 230 | 7 |
| 9 | లక్ష్మీపురం | 461 | 120 | 205 | 123 |
| 10 | సిరిపురం | 802 | 134 | 445 | 175 |
| 11 | మద్దూరుపాడు | 816 | 185 | 425 | 165 |
| 12 | మద్దూరుపాడు | 736 | 134 | 230 | 335 |
| 13 | రుద్రకోట | 750 | 237 | 389 | 102 |
| 14 | రుద్రకోట | 768 | 249 | 411 | 79 |
| 15 | రుద్రకోట | 377 | 114 | 197 | 48 |
| 16 | రుద్రకోట | 710 | 327 | 192 | 171 |
| 17 | చెన్నాయపాళెం | 732 | 95 | 505 | 74 |
| 18 | చెన్నాయపాళెం | 674 | 219 | 328 | 80 |
| 19 | చెన్నాయపాళెం | 728 | 243 | 377 | 67 |
| 20 | చెన్నాయపాళెం | 582 | 185 | 261 | 96 |
| 21 | అన్నెమడుగు | 737 | 250 | 331 | 107 |
| 22 | అన్నెమడుగు | 925 | 316 | 388 | 152 |
| 23 | సర్వాయపాళెం | 732 | 220 | 308 | 139 |
| 24 | సర్వాయపాళెం | 702 | 234 | 265 | 170 |
| 25 | కావలి | 599 | 226 | 204 | 130 |
| 26 | కావలి | 602 | 241 | 189 | 128 |
| 27 | కావలి | 436 | 133 | 110 | 181 |
| 28 | కావలి | 510 | 162 | 125 | 183 |
| 29 | కావలి | 538 | 176 | 153 | 169 |
| 30 | కావలి | 513 | 147 | 155 | 125 |
| 31 | కావలి | 456 | 141 | 160 | 83 |
| 32 | కావలి | 631 | 275 | 237 | 102 |
| 33 | కావలి | 475 | 212 | 126 | 109 |
| 34 | కావలి | 368 | 150 | 136 | 69 |
| 35 | కావలి | 446 | 168 | 183 | 76 |
| 36 | కావలి | 873 | 339 | 296 | 167 |
| 37 | కావలి | 626 | 163 | 224 | 175 |
| 38 | కావలి | 548 | 145 | 203 | 145 |
| 39 | కావలి | 677 | 225 | 218 | 208 |
| 40 | కావలి | 639 | 177 | 191 | 247 |
| 41 | కావలి | 887 | 204 | 410 | 206 |
| 42 | కావలి | 529 | 165 | 201 | 147 |
| 43 | కావలి | 458 | 126 | 166 | 143 |
| 44 | కావలి | 573 | 164 | 198 | 180 |
| 45 | కావలి | 474 | 108 | 170 | 175 |
| 46 | కావలి | 668 | 206 | 253 | 186 |
| 47 | కావలి | 583 | 196 | 180 | 184 |
| 48 | కావలి | 593 | 200 | 145 | 204 |
| 49 | కావలి | 797 | 166 | 360 | 241 |
| 50 | కావలి | 513 | 219 | 157 | 98 |
| 51 | కావలి | 550 | 269 | 130 | 99 |
| 52 | కావలి | 603 | 172 | 245 | 163 |
| 53 | తుమ్మలపెంటరోడ్డు | 518 | 155 | 216 | 114 |
| 54 | కావలి | 665 | 171 | 271 | 185 |
| 55 | కావలి | 558 | 176 | 262 | 88 |
| 56 | కావలి | 730 | 189 | 267 | 234 |
| 57 | కావలి | 700 | 177 | 269 | 164 |

### 2009 కావలి నియోజకవర్గ ఓట్ల వివరాలు

| బూత్ నెం | పోలింగ్ కేంద్రం | పోలైన ఓట్లు | కాంగ్రెస్ | టిడిపి | పిఆర్‌పి |
|---|---|---|---|---|---|
| 58 | కావలి | 760 | 186 | 261 | 197 |
| 59 | కావలి | 467 | 190 | 197 | 66 |
| 60 | కావలి | 244 | 87 | 83 | 50 |
| 61 | కావలి | 727 | 315 | 230 | 134 |
| 62 | కావలి | 408 | 151 | 120 | 85 |
| 63 | కావలి | 379 | 127 | 130 | 92 |
| 64 | కావలి | 568 | 237 | 163 | 135 |
| 65 | కావలి | 338 | 136 | 96 | 97 |
| 66 | కావలి | 572 | 202 | 190 | 132 |
| 67 | కావలి | 425 | 191 | 113 | 106 |
| 68 | కావలి | 516 | 213 | 179 | 105 |
| 69 | కావలి | 461 | 230 | 157 | 65 |
| 70 | కావలి | 730 | 309 | 232 | 144 |
| 71 | కావలి | 535 | 245 | 113 | 156 |
| 72 | కావలి | 603 | 251 | 154 | 173 |
| 73 | కావలి | 434 | 198 | 133 | 90 |
| 74 | కావలి | 401 | 165 | 150 | 71 |
| 75 | కావలి | 419 | 215 | 101 | 85 |
| 76 | కావలి | 428 | 176 | 141 | 89 |
| 77 | కావలి | 393 | 156 | 115 | 117 |
| 78 | కావలి | 448 | 195 | 154 | 78 |
| 79 | కావలి | 619 | 334 | 132 | 141 |
| 80 | కావలి | 303 | 144 | 88 | 58 |
| 81 | కావలి | 667 | 265 | 232 | 138 |
| 82 | కావలి | 777 | 330 | 204 | 199 |
| 83 | కావలి | 743 | 332 | 216 | 150 |
| 84 | కావలి | 319 | 133 | 66 | 102 |
| 85 | కావలి | 488 | 221 | 118 | 125 |
| 86 | కావలి | 699 | 236 | 227 | 218 |
| 87 | కావలి | 696 | 229 | 270 | 177 |
| 88 | ఎస్‌పిఎస్‌ఆర్ హైస్కూలు | 582 | 217 | 213 | 131 |
| 89 | ఎస్‌పిఎస్‌ఆర్ హైస్కూలు | 500 | 216 | 166 | 98 |
| 90 | కావలి | 778 | 266 | 240 | 226 |
| 91 | కావలి | 834 | 301 | 271 | 215 |
| 92 | సోమశిల నార్త్ బ్లాక్ | 633 | 231 | 200 | 154 |
| 93 | సోమశిల నార్త్ బ్లాక్ | 556 | 244 | 156 | 125 |
| 94 | ఆముదాలదిన్నె | 939 | 175 | 373 | 268 |
| 95 | మన్నంగిదిన్నె | 733 | 226 | 297 | 194 |
| 96 | ముసునూరు | 580 | 212 | 226 | 124 |
| 97 | ముసునూరు | 360 | 97 | 125 | 86 |
| 98 | ముసునూరు | 808 | 339 | 277 | 165 |
| 99 | ముసునూరు | 619 | 198 | 236 | 151 |
| 100 | ముసునూరు | 377 | 96 | 111 | 88 |
| 101 | ముసునూరు | 546 | 170 | 127 | 220 |
| 102 | ముసునూరు | 543 | 178 | 100 | 241 |
| 103 | చెంచుగానిపాళెం | 854 | 395 | 385 | 57 |
| 104 | తాళ్లపాళెం | 717 | 160 | 235 | 269 |
| 105 | తాళ్లపాళెం | 307 | 130 | 133 | 36 |
| 106 | తాళ్లపాళెం | 545 | 146 | 221 | 134 |
| 107 | జువ్వగుంటపాళెం | 771 | 304 | 308 | 115 |
| 108 | బట్లదిన్నె | 396 | 77 | 117 | 135 |
| 109 | తుమ్మలపెంట | 400 | 175 | 148 | 62 |
| 110 | తుమ్మలపెంట | 853 | 214 | 423 | 149 |
| 111 | తుమ్మలపెంట | 1108 | 256 | 392 | 397 |
| 112 | తుమ్మలపెంట | 930 | 288 | 381 | 203 |
| 113 | తుమ్మలపెంట | 1114 | 119 | 676 | 251 |
| 114 | తుమ్మలపెంట | 807 | 316 | 354 | 83 |

### 2009 కావలి నియోజకవర్గ ఓట్ల వివరాలు

| బూత్ నెం | పోలింగ్ కేంద్రం | పోలైన ఓట్లు | కాంగ్రెస్ | టిడిపి | పిఆర్‌పి |
|---|---|---|---|---|---|
| 115 | అన్నగారిపాళెం | 530 | 180 | 248 | 73 |
| 116 | అన్నగారిపాళెం | 545 | 180 | 259 | 58 |
| 117 | అన్నగారిపాళెం | 767 | 124 | 526 | 65 |
| 118 | అన్నగారిపాళెం | 665 | 207 | 355 | 48 |
| 119 | గౌరవరం | 494 | 240 | 140 | 104 |
| 120 | గౌరవరం | 852 | 283 | 451 | 98 |
| 121 | గౌరవరం | 902 | 293 | 480 | 103 |
| 122 | తాళ్లూరు | 625 | 201 | 257 | 143 |
| 123 | తాళ్లూరు | 662 | 217 | 263 | 145 |
| 124 | పాత బిట్రగుంట | 563 | 190 | 243 | 115 |
| 125 | పాత బిట్రగుంట | 590 | 184 | 249 | 131 |
| 126 | పాత బిట్రగుంట | 952 | 63 | 806 | 60 |
| 127 | ముంగమూరు | 666 | 239 | 328 | 73 |
| 128 | ముంగమూరు | 719 | 225 | 364 | 64 |
| 129 | ముంగమూరు | 362 | 143 | 146 | 61 |
| 130 | జువ్వలదిన్నె | 533 | 137 | 303 | 68 |
| 131 | జువ్వలదిన్నె | 552 | 157 | 284 | 69 |
| 132 | జువ్వలదిన్నె | 616 | 41 | 450 | 102 |
| 133 | జువ్వలదిన్నె | 740 | 49 | 619 | 51 |
| 134 | కోళ్లదిన్నె | 404 | 150 | 184 | 62 |
| 135 | ఏనుగులబావి | 459 | 82 | 278 | 60 |
| 136 | చెన్నరాయునిపాళెం | 535 | 246 | 235 | 26 |
| 137 | తాటిచెట్లపాళెం | 489 | 102 | 276 | 93 |
| 138 | తాటిచెట్లపాళెం | 560 | 135 | 325 | 67 |
| 139 | పాతపాళెం | 909 | 342 | 365 | 145 |
| 140 | సిద్ధవరం | 1224 | 370 | 510 | 291 |
| 141 | కడనూతల | 914 | 331 | 337 | 203 |
| 142 | తెల్లగుంట | 497 | 172 | 185 | 94 |
| 143 | ఉమామహేశ్వరపురం | 351 | 93 | 183 | 54 |
| 144 | కోవూరుపల్లి | 817 | 220 | 441 | 130 |
| 145 | విశ్వనాధరావుపేట | 791 | 254 | 326 | 180 |
| 146 | విశ్వనాధరావుపేట | 627 | 172 | 308 | 115 |
| 147 | కోవూరుపల్లి | 630 | 166 | 308 | 129 |
| 148 | కోవూరుపల్లి | 569 | 144 | 299 | 106 |
| 149 | కోవూరుపల్లి | 226 | 63 | 121 | 35 |
| 150 | కోవూరుపల్లి | 207 | 56 | 101 | 40 |
| 151 | బోగోలు | 552 | 122 | 282 | 141 |
| 152 | బోగోలు | 578 | 117 | 284 | 157 |
| 153 | బోగోలు | 392 | 142 | 170 | 69 |
| 154 | బోగోలు | 467 | 146 | 210 | 83 |
| 155 | బోగోలు | 609 | 162 | 295 | 123 |
| 156 | బోగోలు | 684 | 195 | 277 | 147 |
| 157 | బోగోలు | 537 | 155 | 248 | 113 |
| 158 | బోగోలు | 504 | 146 | 223 | 111 |
| 159 | బోగోలు | 762 | 318 | 362 | 60 |
| 160 | నాగులవరం | 569 | 189 | 261 | 70 |
| 161 | నాగులవరం | 601 | 199 | 264 | 66 |
| 162 | బోగోలు నాగులవరం | 803 | 362 | 370 | 28 |
| 163 | జక్కేపల్లిగూడూరు | 991 | 377 | 460 | 138 |
| 164 | ఎ.బి. కండ్రిగ | 901 | 331 | 435 | 119 |
| 165 | ఎస్.జి.వి. కండ్రిగ | 479 | 207 | 134 | 118 |
| 166 | దుండిగం | 817 | 298 | 424 | 63 |
| 167 | మనుబోలుపాడు | 649 | 208 | 295 | 122 |
| 168 | రంగసముద్రం | 270 | 71 | 130 | 60 |
| 169 | మారెళ్లపాడు | 441 | 144 | 219 | 68 |
| 170 | యంపియుపిఎస్.నార్త్ | 1015 | 393 | 560 | 31 |
| 171 | కాట్రాయపాడు | 761 | 293 | 444 | 9 |

కొరవ 14వ పేజీలో

Regn.No. : RN 1156 / 57
J/Nellore/008/09-11

# ముఖ్యమంత్రి మధ్యస్థం విఫలం



జిల్లామంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కాంగ్రెస్‌వాదుల దాడి నుంచి రక్షించడానికి ముఖ్యమంత్రి చేసిన ప్రయత్నం విఫలమైపోయింది. జిప ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలివిగా నడిపిన రాజకీయ నాటకంతో తాము జిల్లా ప్రజల ముందు ఇసుక దొంగలుగా ముద్రపడి పోవడంతో కలత చెందిన రామనారాయణరెడ్డి, ఎట్టినా ఛైర్మన్ దూకుడు తగ్గించమని ముఖ్యమంత్రిని శరణు వేడారు. దానితో ఛైర్మన్‌తో పాటు, ఆయన సహచరులుగా వ్యవహరిస్తున్న కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌లను అత్యవసరంగా హైదరాబాద్‌కు పిలిపించి మాట్లాడాడు ముఖ్యమంత్రి. రాజీవ్‌భవన్ ద్వారా మీరు చేస్తున్నది మంచి పనులే అయినా, జిల్లాలో రెండు వర్గాలని పదే పదే పత్రికలలో వార్తలు రావడం పార్టీకి క్షేమం కాదు కాబట్టి, మంత్రితో సర్దుకపోయి పని చేయండని సలహా యిచ్చాడు ముఖ్యమంత్రి. దానికి అటు కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఇటు జిప ఛైర్మన్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి కూడా సుముఖత వ్యక్తం చేయలేదు. మేము పార్టీకి వ్యతిరేకంగా వ్యవహరించడం లేదు, మీ పేరు ప్రతిష్ఠలు పెంచడానికే అనునిత్యం కష్టపడుతున్నాము, ధారాళంగా ఖర్చు పెడుతున్నాము, అయితే ఆనం సోదరుల వైఖరి మానవమాత్రులు సహించే స్థాయిలో లేదు, వారితో కలిసి పనిచేయడం మావల్ల అయ్యే పని కాదని ముఖ్యమంత్రితో నిర్మొగమాటంగా చెప్పేశారట. వీరి కార్యక్రమాలు ఏవీ పార్టీ వ్యతిరేకం కాదు కాబట్టి, ముఖ్యమంత్రి కూడా వారికి గట్టిగా చెప్పలేకపోయాడు.

సిఎం చొరవతో జిల్లాలో తమ ఆధిపత్యానికి సవాలుగా మారిన జిప ఛైర్మన్ వర్గం అణిగిపోతుందని భ్రమపడిన మంత్రివర్యులకు ఆశాభంగం మిగిలింది.

---

# గుడికేసులో కదలిక

మూలపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం భూముల అమ్మకంపై ట్రస్ట్ బోర్డు ఛైర్మన్, ఎండోమెంట్స్ అధికారులు ఆగష్టు 26తేది లోపల తమ సమాధానం తెలపాలని; అందులో విఫలమైతే ఆ రోజు ప్రతివాదులందరూ వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకావాలని ఆదేశించింది హైకోర్టు. 19తేది కేసు విచారణ సందర్భంగా జస్టిస్ జి.రఘురాం, జస్టిస్ రమేష్ రంగనాథన్ ఈ ఆదేశాలు జారీ చేశారు. నెల్లూరు రూరల్ స్థానం నుంచి ప్రజారాజ్యం అభ్యర్థిగా పోటీ చేసి, ఓడిపోయిన ఆనం వెంకటరమణారెడ్డి, సంవత్సరం క్రితం ఈ కేసు వేశాడు. గుడి భూముల అమ్మకంలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయన్నది ప్రధాన ఆరోపణ. వేలంలో వీటిని కొన్నవారు, షరతుల ప్రకారం దేవస్థానానికి డబ్బు చెల్లించకుండా, ఆ భూములేదో తమ తాత సొత్తైనట్లు, ప్లాట్లుగా విభజించి, అమ్ముకొని కోట్లు గడించారు. వారికి ట్రస్టు బోర్డు అన్ని విధాల సహకరించింది. సంవత్సరం నుంచి ఈ కేసు ఎన్నిసార్లు విచారణకు వచ్చినా, అటు ట్రస్టు బోర్డు కానీ, ఇటు దేవాదాయ శాఖ అధికారులు కానీ కౌంటర్ దాఖలు చేయకుండా దాటవేస్తూ వచ్చారు. 19తేది వాయిదా సమయంలో కూడా వారు అదే నాన్పుడు వైఖరి అవలంభించడంతో న్యాయమూర్తులకు కోపం వచ్చింది. వారం రోజుల లోపల సమాధానమన్నా చెప్పండి. లేకుంటే కోర్టు ముందు వచ్చి నిలబడండి అని ఆదేశించారు.

ఆనం సోదరుల అవినీతి భారతంలో ఈ భూముల అమ్మకం ఒక అధ్యాయం. వేణుగోపాలస్వామి గుడి ట్రస్టు బోర్డుకు ఛైర్మన్ ఎవరైనా, రూరల్ ఎమ్మెల్యే ఆనం వివేకానందరెడ్డి అడుపాజ్ఞలలో నడుచుకొంటారన్న నిజం లోకానికి తెలుసు.



వివాదాస్పద భూముల్లో అక్రమ కట్టడాలు.

---

● ఈ గురుడు కామాంధుడు...

# మదపిచ్చికి రాజకీయ మద్దతా?

**పవిత్రమైన అధ్యాపక వృత్తిలో వుంటూ, కన్నబిడ్డల వలె చూసుకోవాల్సిన విద్యార్థినుల జీవితాలను పాడు చేస్తున్న ఇటువంటి దుర్మార్గులను నడివీధిలో చెట్టుకు కట్టేసి కొట్టినా పాపం లేదు.**

కళాశాల విద్యార్థినితో శృంగారం ఒలకబోస్తూ దొరికిపోయిన విఆర్ కాలేజి తెలుగు లెక్చరర్ మోహన్‌రావు పట్ల పోలీసులు చూపుతున్న ఉదాసీనత జనానికి కడుపు మండిస్తున్నది. ఒక అమాయక విద్యార్థిని మాయమాటలతో లోబరుచుకొని, మన్సూర్‌నగర్‌లోని ఒక ఇంట్లో వ్యభిచారం చేస్తుండిన ఈ నీచుడిని స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్ప చెప్పారు. అతడెంత మోసగాడంటే, పోలీసు నువ్వెవరని గద్దించడంతో, తన పేరు రమణమూర్తి అని చెప్పాడట. దానితో టివి ఛానళ్లలో విఆర్ కాలేజి లెక్చరర్ రమణమూర్తి వ్యభిచారం చేస్తూ దొరికిపోయాడని వార్తలు వచ్చాయి. పాపమా బడుగు బ్రాహ్మడు లబోదిబోమంటూ విలేఖరుల వద్దకు పరుగెత్తుకొని రావడంతో మోసం బయటపడింది. అయితే, ఎమ్మెల్యే వివేకానందరెడ్డి సిఫార్సుతో పోలీసులు మోహన్‌రావును బేషరతుగా విడుదల చేశారు.

కానీ, ఈ విషయం బయటకు పొక్కడంతో ఎబివిపి విద్యార్థి సంఘం సభ్యులు కాలేజీలో ఆందోళన మొదలు పెట్టారు. అది సహేతుకమని భావించిన ప్రిన్సిపల్, వెంటనే మోహన్‌రావును సస్పెండ్ చేశారు. కానీ పోలీసులు మాత్రం అతడి జోలికి వెళ్లడానికి భయపడి పోతున్నారు. మోహన్‌రావును అరెస్టు చేయాలని ఎబివిపి విద్యార్థులు గత మూడురోజులుగా ఉద్యమం చేస్తున్నా వారిలో కదలిక లేదు.

ఈ మోహన్‌రావు గత చరిత్ర చూస్తే గబ్బుగబ్బుగా వుంది. కంటికి నదురుగా కనిపించే విద్యార్థినులు, జూనియర్ లెక్చరర్ల పట్ల అసభ్యంగా ప్రవర్తించడం ఈ నీచుడికి అలవాటట. గతంలో, డిగ్రీ చదివే ఒక విద్యార్థిని లొంగదీసుకోవడానికి ప్రయత్నించి, ఆమె మాట వినక పోవడంతో, ఆ అమ్మాయి పరీక్షలు వ్రాస్తున్నప్పుడు ఆన్సర్ పత్రం తీసి బయట పారేశాడట. దానిపై పెద్ద గొడవ జరిగింది కానీ అప్పుడు కూడా వివేకానందరెడ్డి చొరవతో కేసు లేకుండా బయటపడ్డాడు. ఆ తర్వాత మరొకసారి ముత్యాలపాళెం దగ్గర మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే స్థానికులు పట్టుకొని చావబాదారట. అప్పట్లో ఎస్ఎఫ్ఐ విద్యార్థులు ఇతడిపై చర్య తీసుకోవాలని ఆందోళన చేస్తే, సిపిఎం నేత జక్కా వెంకయ్య దగ్గరకు వెళ్లి, క్షమాపణ చెప్పి, మళ్లీ పొరపాటు చేయనని నమ్మబలికి



బయటపడ్డాడట. ఇప్పటి సంఘటనలో తనను సస్పెండ్ చేసిన విఆర్ కాలేజి ప్రిన్సిపల్‌ను కూడా, ఎస్సీ అత్యాచారం కేసు పెడతానని బెదరిస్తున్నాడట.

విద్యార్థినులకు ఎర వేయడానికి ఈ నీచుడు కాలేజి కమిటీ పెద్దల పేర్లు వాడుతాడని, నాతో మంచిగా వుంటే బాస్‌కు చెప్పి నీ భవిష్యత్తు మార్చేస్తానని ప్రలోభ పెడతాడని చెప్తున్నారు. ఆరునెలల క్రితం ఒక విద్యార్థినితో ఇదే రీతిలో ప్రవర్తిస్తే, ఆ అమ్మాయి తల్లితండ్రులు కమిటీ పెద్ద వద్దకు వెళ్లి ఫిర్యాదు చేశారట. కానీ ఆయన దాన్ని తేలికగా

కొరవ 14వ పేజీలో




Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.